60th Year of Publication వజ్రోత్సవ సంవత్సరం

జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930
Regd. No. H. NL. 16
సంపుటి: 60 సంచిక: 14
7-4-1989
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూ 1.50

ఎటుచూచినా స్తబ్ధత-నిర్లిప్తత

విశ్వామిత్రతప్ప వేరేధ్యాసలేదు | అసమ్మతీయులభస్మా సురహస్తం తయారీ | పిసిసిమార్పు యత్నంలో ప్రతిష్టకోల్పోతున్న కాంగ్రెస్

◆◆ హైదరాబాదు వృత్తాంతం ◆◆

అసెంబ్లీ సమావేశాలు ముగియడంతో రాష్ట్ర రాజకీయ వాతావరణంలో వర్షం వెలిసిన నిశ్శబ్దత ఆవరించుకున్నది. ఎక్కడా చెప్పుకోదగిన రాజకీయ పరిణామాలులేవు. శాసనసభ జరిగినన్నిరోజులూ బిగపట్టుకునివుండిన ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు, ఆ వెంటనే విశ్వామిత్ర మేకింగులో నిమగ్నమైపోయారు. వేకువ నుంచి ఉదయం ఆరుగంటలలోగా అధికారులతో చర్చలు, సంప్రదింపులు జరిపి; వైశ్వామిత్ర సంరంభానికి నాచారం వెళ్ళిపోతున్నారు. మేకింగుకు అవసరమైన ప్రతివిషయమూ స్వయంగా పర్యవేక్షించాలనే నియమం పెట్టుకోవడంవల్ల ఆయనకు ఊపిరిసలపని పనులు ఎదురౌతున్నాయి. విశ్వామిత్రుడి గుడిశెపై గడ్డిఎట్లాకప్పాలి, ఎంతకప్పాలి అన్నదికూడా ఆయన ఆజ్ఞపైనే నడుస్తున్నదంటే, ఇక నాచారంలో పరిస్థితిని ఊహించుకోవచ్చు.

ఇంకొక ప్రక్క స్క్రిప్టులో మార్పు, చేర్పులు, డైలాగుల రిహార్సల్సు, సెట్టింగుల డిజైన్, నటీనటుల ఎంపిక, డెకోర్ మేకింగుకు ఏర్పాట్లు తదితరాలతో ఆయన సతమతమైపోతున్నారు. ముఖ్యమంత్రి సినిమా పనులలో పడిపోవడంతో తెలుగుదేశం పార్టీలో రాజకీయ సందడి కనుమరుగైపోయింది. ఇదివరకైతే చంద్రబాబునాయుడు మామ లేనప్పుడు పార్టీ సభ్యులకు క్షణం తీరికలేనిపని కల్పించేవారు. ఈమధ్య ఆయన ఎన్.టి.ఆర్ పిల్చి చెప్తే తప్ప ఏదీ పూనుకోవడంలేదు. ఫలితంగా ఎమ్మెల్యేలను అజమాయిషీ చేసేవారు లేకుండాపోయారు. ఇంకొక ప్రక్క మంత్రులందరూ కొత్తవారు కావడంతో సెక్రటేరియట్‌లో అధికారులదే పెత్తనంగా వుంది. ఎమ్మెల్యేలు అడిగే పనులను మంత్రులు స్వంతంగా చేసిపెట్టలేకపోతున్నారు. విధులు, నిబంధనలు, చట్టాలు రూల్సు తదితరాలపై సరైన పరిజ్ఞానం లేకపోవడంవల్ల మంత్రులు అధికారులు చెప్పేఅభ్యంతరాలను ప్రక్కకు నెట్టలేకపోతున్నారు.

పైపెచ్చు, సాహసంగా నిర్ణయాలు తీసుకుంటే అన్నగారు ఏమి కోపపడుతారోనన్న భయం వుండనేవుంది. ఈ పరిస్థితులలో హైదరాబాదులో వుండడం వ్యర్థమనే నిరాశతో ఎమ్మెల్యేలందరూ స్వంతఊళ్లకు వెళ్ళిపోయారు.

అసమ్మతీయుల కార్యకలాపాలూ ఊపునందుకోకపోవడం వీరిలో నిర్లిప్తతకు మరొక కారణం. ముగ్గురు బలమైన నాయకులు పార్టీనుండినిష్క్రమించినా ఎన్.టి. రామారావు వైఖరిలో అణువంత మార్పు లేకపోవడం వీరిలో భయాన్ని ప్రేరేపిస్తున్నది. అసెంబ్లీ తర్వాత జరిపిన లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో ముఖ్యమంత్రి తన స్థిరనిర్ణయాలను అత్యంత స్పష్టంగా

—తరువాయి 7 వ పేజీలో

రాష్ట్రంలో కాంగ్రెస్‌ను బాగుపడనివ్వరా వీరు?

ఆంధ్ర నాయకులు రాష్ట్రంలో కాంగ్రెస్‌ను బాగుపడనివ్వరా? వీరికి అనుభవంగలిగి రాష్ట్ర... గం పదవులలో వున్న ఈ నాయకులు ఇంత వివేకశూన్యంగా వ్యవహరించడమా! ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుడైన రాజీవ్ గాంధీ పిల్ల ఆటలకు అవకాశం ఇవ్వటం తన జోక్యం... అప్రయోజకత్వాన్ని దాటుకుంటారా! పార్టీ కార్యక్రమాలను సమైక్యంగా ఎదుర్కోవలసిన సమయంలో ప్రతిపక్షాలపై పెట్టి పార్టీని అల్లరిపాలు చేసే వారిని సహించి ఊరుకుంటారా! ప్రదేశ్ కాంగ్రెస్‌కు సంబంధించి అధ్యక్ష నియామకం జరిగి మూడు నెలలు దాటినా కావాల్సిన ధృవీకరణ జరగలేదంటే, అధ్యక్ష నియామక వ్యవహారం ఇంకా వివాదంలో వున్నట్లు పత్రికలలో వచ్చే వార్తల ప్రకారం ఒక దురభిప్రాయం కల్గిస్తున్నాయంటే, అగ్ర నాయకత్వం ఆ విచ్ఛిన్నకర శక్తుల నోరు మూయించలేకున్నదంటే, పార్టీ అధినేతగానూ, వ్యక్తిగతంగానూ రాజీవ్ ప్రతిష్ఠను ఎంత దిగజార్చుతాయోననే అంశాన్ని గ్రహించకపోవడం విచారాన్ని కల్గిస్తున్నది. ప్రధానిగా రాజీవ్‌గాంధీ బయట సమస్యలు సృష్టించుకొని సుడిగుండంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్నారు; కాంగ్రెస్ అధ్యక్షుడుగా కఠినంగా వ్యవహరించి, కాంగ్రెస్ వాదుల మధ్య బహిరంగ వివాదాలను అరికట్టి, పార్టీని ఏకంగా నడిపించడంలో విఫలమవుతున్నారు. ఈ పరిస్థితులు కాంగ్రెస్ శ్రేయస్సు, రాజీవ్ నాయకత్వాన్ని మనసారా కోరే వారికి తీరని వేదన్ని కల్గిస్తున్నాయి.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులతో అధిష్ఠాన వర్గం అనుసరించిన నాన్చుడు వైఖరి రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అప్పుడే తీవ్రంగా క్షీణింపజేసింది. వెంగళరావుగారు బలమైన

ప్రధానిగా సమస్యలు సృష్టించుకుంటున్నారు. అధ్యక్షుడుగా కాంగ్రెస్ వాదులను ఏకంగా నడిపించలేకున్నారు!

పారిశ్రామికశాఖతో కేంద్ర మంత్రిగా, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునిగా వుండి, రెండు పదవుల పూర్తికాలాన్ని వినియోగించలేక, దానికి న్యాయం చేయలేక, 'కని అది వారం ప్రెసిడెంటు'గా అపఖ్యాతిపొంది, తన పెంకివైఖరితో అనుకూలత కంటే ప్రతికూలతనే ఎక్కువగా సంపాయించుకున్నారు. తోడు పదవులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించిన వెంటనే వెంగళరావుగారు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షతకు రాజీనామాచేయడం, దాన్ని ఆమోదించకుండా తిరస్కరించకుండా అగ్రనాయకత్వం నానవేయడంతో వెంగళరావు గారు అధ్యక్షుడుగా దృఢంగా వ్యవహరించలేక, పరిత్యజించి ఊరుకుండలేక ఆ పదవి నిరర్థకమైందిగా తయారైంది నిజం చెప్పాలంటే కేంద్రమంత్రులు వెంగళరావు, శివశంకర్‌గారలు ముఖ్యమంత్రి రామారావుమీద అసందర్భంగా, అసహ్యంగా, కాంగ్రెసువాదులకే ఏవగింపు కలిగేవిధంగా శాపనార్థాలు పెట్టి, కాంగ్రెసుకు బలంచేకూర్చకపోగా, రామారావుకే సానుభూతి సంపాదించిపెట్టారు! శివశంకర్ గారిది ఏముందిగాని, వెంగళరావు అంతటి నాయకుడు తెలుగుదేశంలోని అనామకుల చేత ఎంతమాటంటే అంతమాట అనిపించుకునే పరిస్థితులు కల్పించుకోవడం విచారాన్ని కల్గించింది!

అధ్యక్షపదవిలో వెంగళరావు స్థానంలో మరొకరు నియమింపబడలారనేది ఖాయమైంది. కొత్త అధ్యక్షునికోసం అన్వేషణ ఆరంభమైంది. దానికి ఎంతకాలం పట్టాలి, ఎందరు పరిశీలకులు అధ్యయనంచేయాలి, ఎన్నిసార్లు ఢిల్లీ హైదరాబాదుమధ్య తిరగాలి-అంతా ఒక పరిహాసనంగా హాస్యాస్పదంగా, అభాసుగా పరిణమించింది. కొత్త అధ్యక్షుడ్ని వున్నవారిలో తమదృష్టిలో ఎవరు అర్హులో ఎవరైతే అందరి సహకారాన్ని తీసుకొని సమన్వయంతో సంయమనంతో పనిచేసుకొని, పార్టీనిగట్టెక్కించ గలరో అటువంటివ్యక్తిని అగ్రనాయకులు ఢిల్లీలో కూర్చునే ఎన్నిక చేసివుండవచ్చు. రాష్ట్రంలో ముఖ్యం అభిప్రాయంప్రకారం పోవాలంటే అది ఎన్నటికీ సాధ్యమయ్యే పనేకాదు; ఏ ఇద్దరూ ఐక్యంగావుండే అదృష్టం కాంగ్రెస్‌కులేదు. అభ్యర్థి నిర్ణయంలో కాలహరణం చేసినందువల్ల, అందరికీ ఆశలు మొసులెత్తాయి; ఎవరి ప్రయత్నంలోవారు ఢిల్లీచుట్టూ తిరగడం పరిశీలకులపై ఒత్తిడిచేయడం. అంతా రసాభసగా తయారైంది. అధ్యక్ష నిర్ణయంలోనే అధ్యక్షుడు రాజీవ్‌గాంధీ పెద్ద పొరపాటుచేశాడు.

ఎట్టకేలకు శ్రీ జనార్దన రెడ్డి నియామకం జరిగింది. ఎన్నివర్గాల నుండి ఎన్ని కొత్తిదులొచ్చినా, ఎవరు ఎంతగా ప్రయత్నం చేసినా జనార్దనరెడ్డి నియామకాన్ని అడ్డుకోలేకపోయారు. జనార్దనరెడ్డి కాంగ్రెస్‌లో సర్వజన ప్రియుడని చెప్పలేము కాని, కాంగ్రెస్ అభిమానులలో సర్వత్రా పిసిసి అధ్యక్షతకు ఈ పరిస్థితుల్లో తగిన అభ్యర్థి జనార్దనరెడ్డి అనే హర్షామోదాలు వెల్లివిరిశాయి. ఆయన అధ్యక్షుడైన తరువాత కాంగ్రెస్‌కు పూర్వనిర్వే అవకాశాలు నాటింతటివి త్రోసుకవచ్చాయి; వాటిని పూర్తిగా వినియోగించుకొని, అనతి కాలంలో ప్రదేశ్ కాంగ్రెస్‌ను చైతన్యవంతం చేశాడనే పేరుతెచ్చుకున్నాడు జనార్దనరెడ్డి. భేషజాలకు పోకుండా, తన పర భేదాలు పెట్టుకోకుండా ఎక్కడిక కాంగ్రెస్ పున్యమాలు ప్రారంభమయ్యాయో

—తరువాత 8 వ పేజీలో

పినాకినీ తీరం

రవీంద్రరెడ్డిగారూ!

మీ లేఖను ఆసాంతం చదివాను; గత వారం ప్రచురించడం కూడా జరిగింది. ఇంటిబయట కొన్నివేలమంది కాలేజీ విద్యార్థులకు చదువుచెప్పిన వాళ్లు మీరు. మీవంటి అనుభవజ్ఞులనుండి జర్నలిజంలో పాఠాలు నేర్చుకోవడం మాకు సంతోషదాయకంగానే వుంటుంది. ఇతర పాఠకులు ఎన్నో ఉత్తరాలు వ్రాస్తుంటారుగాని ఇంత హుందాగా అందంగా వ్రాయడం మీవంటి విద్యాధికులకే చేతనవుతుంది! పాత పాఠకుడుగా చనువుగా స్వతంత్రంగా వుచిత సలహాలిచ్చినందుకు ధన్యవాదాలు చెప్పుకొంటున్నాను.

కొంతకాలంగా పత్రికలో ఏదో లోటు, వెలితి కొట్టవచ్చినట్లు కన్పిస్తున్నదన్నారు ఎంతకాలంనుండి ఆవిధంగా వుంటున్నదో, ఆ లోటుపాట్లేవో స్పష్టంగా సెలవిచ్చి వుంటే బాగుండేది. ఎందువల్లనంటే గత నాలుగు దశాబ్దాలలో పత్రిక అన్నివిధాలుగా ఒకేవిధానాన్ని అనుసరిస్తున్నది; ఒకేమార్గంలో నడుస్తున్నది. మీరు ఇంత కాలంగా పాఠకులైవుంటే కొత్తగా పెద్దగా మార్పు కనపడడానికి వీలులేదు. అందువల్లనే స్పష్టంగా లోపాలు కొన్ని ఎత్తి చూపివుంటే గ్రహించడానికి వీలుండేదనిపిస్తుంది. పైగా ఏదైనా వ్యాఖ్యగాని విమర్శగాని ఒకరికి అర్థరహితంగాతోచేది, మరొకరికి అద్భుతంగా కనబడుతుంది. లోకోభిన్నరుచిగదా!

పినాకినీతీరం ప్రస్తావన తెచ్చారు. ఆ శీర్షిక ప్రారంభించిననాటికీ నేటికీ మీకు తేడా ఏమైనా కనపడుతున్నదా? మొదట్లో లేని విమర్శలు విసుర్లు మధ్యలో చోటు చేసుకున్నాయా? పత్రికాస్థాయికి ఇన్ని సంవత్సరాలుగా తగినట్లుగావుండిన శీర్షిక, తనాడు ఆకస్మాత్తుగా తగకుండా పోయిందా, రవీంద్రరెడ్డిగారూ? మనసులో ఏదో పెట్టుకొని, ఎవరినో దృష్టిలో వుంచుకొని, మీకు ఏదో సరిపడకుండావుంటే దానిని చెప్పకుండా, మొత్తంమీద ఒక తీర్పు చెప్పేయడం ఏమిభావ్యం? ఏమి న్యాయం? పినాకినీతీరంలో ముళ్ళు మొగ్గలు రెండూవుంటాయి; ముల్లు గుచ్చుకున్నపుడు నొప్పికలుగుతుంది; మొగ్గ లక్ష్యమైనపుడు మొహం వికసిస్తుంది. ఈ వికార వికాసాలు ఆయావ్యక్తుల మనోభావాలపై ఆధారపడి వుటాయింగాని, పినాకినీతీర విహారంవల్ల కాదు!

మీకు అందంగా, హుందాగా దొరికిన పదం 'అర్థరహితం' ను ఎందుకు ప్రయోగించారో మీలేఖ చివరిభాగం చదివినప్పుడు కాని అర్థంకాలేదు. నెల్లూరులోని రెండు కళాశాలలను గురించి వివరంగా వాస్తవిక ధోరణిలో అతి అర్థవంతమైన శీర్షికక్రింద వ్రాసినదానిలో మీకు సరిపడని అంశాలు చేరున్నాయని, 'జమీందారీతు' లో మీకు కొట్టవచ్చినట్లు కనిపించడానికి బహుశా అవే కారణమైవుంటాయనిఊహిస్తున్నాము. "కళాశాల ప్రధానదాత గునుపాటి హరిశ్చంద్రారెడ్డిగారిని గురించి వ్రాస్తూ జిల్లా నియోరిచ్ కుబేరుడంటూ పేర్కొన్నారు" అని మీ వుత్తరంలోనిమాట. కాని పత్రికలో వచ్చిన వాక్యం ఇది. "జిల్లాలో కొత్తగా తలెత్తిన నియోరిచ్ తరం కుబేరులలో అత్యంత ప్రముఖుడు శ్రీ గునుపాటి హరిశ్చంద్రారెడ్డి..." హరిశ్చంద్రారెడ్డి గారినిగూర్చి వ్రాయబడినదానికి ప్రత్యక్ష విరుద్ధంగా రవీంద్రరెడ్డిగారు అర్థంచేసుకున్నారనేది దీనివల్ల విదితమవుతుంది. టి. వి. ఆర్. ఆర్. కాలేజి నిర్వాహకుల పేర్లు ఇస్తూ అందులో హరిశ్చంద్రారెడ్డిగారిపేరు వుదహరించబడి, "ఆయన కానేమిటో, తన వ్యాపారమేమిటో తప్ప ఎందులోనూ తలదూర్చని మనిషి" అన్నారు." నియోరిచ్ తరంలో ఒక ముఖ్యుడు అవడం ఆక్షేపణీయమైతే మేము చెప్పలేముగాని, ఒక్కినమాటలు హరిశ్చంద్రారెడ్డిగారిస్వభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి. హరిశ్చంద్రారెడ్డిగారు అప్పుడు ప్రమాదవశాత్తు కస్తూరిదేవి విద్యాలయం స్థలం లీజువిషయంలో కాస్త వివాదగ్రస్తులైనారుగాని, లేకుంటే గుట్టుగా వున్న చోటు తెలియకుండా వున్న వ్యక్తి. ఇప్పుడైనా తన తండ్రిపేర దానధర్మమైన కాలేజి దుస్థితిపాలైందనే సందర్భంలో ఆయనపేరు ప్రస్తావనకువచ్చింది కాని, లేకుంటే అవసరంలేదు. ఆ ప్రస్తావనకు రవీంద్రరెడ్డిగారికి ఎందుకు రోషం రావలెనో అర్థంకావడంలేదు.

నియోరిచ్ అంటే రవీంద్రరెడ్డిగారి భావమే వేరుగా వున్నట్లుంది. సూటిగా చెప్పాలంటే కాలం స్వశక్తిమీద పైకివచ్చినవారే నంటారు రవీంద్రరెడ్డిగారు. స్వశక్తి మీద ఆధారపడడంవేరు, చెప్పపాటులో కుబేరులు కావడంవేరు. ఈరెండూ ఒకటే నని రవీంద్రరెడ్డిగారి అభిప్రాయమైతే

— తరువాత 10 వ పేజీలో

జనమతం

అనాలోచితం!

మంత్రివర్గం నుండి తొలగించబడి, ఆ పిమ్మట శాసన సభ్య త్వానికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాలు ఇచ్చిన మంత్రి త్రయం కె. ఇ. కృష్ణమూర్తి, కె. జానారెడ్డి, వసంత నాగేశ్వరరావు; వీరితోబాటే శాసనసభ్యత్వాన్ని, పార్టీ అనుబంధాన్ని వదలుకున్న డి. రామచంద్రారెడ్డి;రాజకీయ క్రీడలోమేమంత్రిత్వాన్ని, శాసనసభ్యత్వాన్ని పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా పరిత్యజించిన ముద్రగడ పద్మనాభం గారలు కలసి కొత్తగా తెలుగుదేశం-కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయంగా ఒక కొత్తపార్టీని నెలకొల్పుటకు నిర్ణయించుకున్నారు; పార్టీపేరు, కార్యక్రమం తర్వాత ప్రకటిస్తారట.

ముఖ్యమంత్రి రామారావు వ్యవహరిస్తున్న తీరు తెలుగు వారి ఆత్మగౌరవానికి, వారి ప్రయోజనాలకు, అభివృద్ధికి భంగ కరంగా వున్నాయట. ప్రాంతీయ, కులతత్వం ప్రాతిపదికగా పార్టీలో అంతర్గత పోరాటం ఫలితంగా రాష్ట్రంలో ఇందిరా కాంగ్రెస్ తెలుగు దేశానికి ప్రత్యామ్నాయంగా రూపొందే స్థితిలో లేదట. అందువల్ల తాము ఈ రెండుపార్టీలకు ధీటైన ప్రతిపక్షాన్నినిర్మించి ఈ ఐదుగురు మాజీల ప్రకటన సారాంశం ఇది!

ముఖ్యమంత్రి వ్యవహార ధోరణి సరిపడక గౌరవప్రదంగా పదవీ పరిత్యాగంచేసి, రామారావుమీద తెలుగుదేశంమీద ధ్వజమెత్తిన వారు పద్మనాభం. కాని ఈ మంత్రిత్రయం పూడగొట్టిన నాగేశ్వ క్రింద లెక్క. పదవినుండి మెడబెట్టి బైటకుగెంటేవరకు వీరి ఆభిమానానికి హానికలుగలేదు; ముఖ్యమంత్రి నిరంకుశ ధోరణి వీరికి నిరభ్యంతరంగా వుండినది. మంత్రిత్వాలనుండి పూడబెరికిన తర్వాత, భవిష్యత్తులో అన్నగారి ఆదరణ వుండబోదనే దృఢాభిప్రాయం కలిగేవరకు వీరికి తెలుగుదేశానికి మించినపార్టీ మరొకటి, రామారావుకు సాటి మరొక నాయకుడు కనపడలేదు. పదచ్యుతులైన తర్వాత అకస్మాత్తుగా వీరిలో ఆత్మాభిమాన వీరావేశం పురకలువేసి, రామారావు నిరంకుశత్వం రాక్షసరూపంలో సాక్షాత్కరించి ఒక్కసారిగా అటు తెలుగుదేశంగాని, ఇటు కాంగ్రెస్‌గాని చేయలేని పనిని తాము చేయగలమనే ధీమాతో గోచులు బిగించి ప్రజలముందుకు వస్తున్నారు. వీరి వైఖరి హాస్యా స్పదంగా, నగుబాటుగా, సిగ్గుమాలినతనంగా లేదూ?

రామారావు నిరంకుశత్వం జగద్విదితమైందే. ఆత్మాభిమాన మని, పేదల వుద్ధరణ అని, ఆదపడుచులను అందలం ఎక్కించడమని మోసపుమాటలతో ప్రజలను వంచిస్తున్న కరడుగట్టిన స్వార్థపరుడనే విషయం తెలియనివారులేరు. రామారావుచేత పదిమందిలో చీవాట్లు తిననిమంత్రి, అవమానానికి గురికాని మంత్రిలేరు. రామారావు విధానా లతో, వైఖరులతో విభేదించని మంత్రిలేరు. అటువంటి ఏ ఒక్క సందర్భాన్నైనా పురస్కరించుకొని ఆత్మాభిమానానికి ప్రాధాన్యత యిచ్చి పదవిని తృణప్రాయంగా వదలుకొనివుంటే, ఏదో ఒక సమస్య మీద, సిద్ధాంతంమీద రాజీనామా యిచ్చివుంటే దానికి గౌరవం వుండేది, వారిమాటకు విలువ వుండేది. పదవికోసం ఆత్మను చంపుకొని, అవ మానాలను దిగమ్రింగి అణగిమణగివుండి, పదవిపోయిన వెంటనే అద ర్శాలు వల్లిస్తే, వీరులుగా చిత్రించుకొనుటకు ప్రయత్నిస్తే వారి చిత్తశుద్ధిని ఎవరు నమ్ముతారు?

ముగ్గురు మంత్రులు పదచ్యుతులు కాకముందు ముద్రగడ పద్మనాభం ఒక్కడే ఒకపార్టీ పెట్టాడు. ఇప్పుడు ఈ నలుగురూచేరి ఒకపార్టీ పెట్టదలుస్తున్నారు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం అంటూ జనతాదళ్ ఏర్పడింది; ప్రాంతీయపార్టీలతో కలసి నేషనల్ ఫ్రంట్ ఒకటుంది; కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా సీట్ల సర్దుబాట్లకు సి. పి. ఎం., బి. జె. పి. లు సిద్ధంగావున్నాయి; ఇవిగాక సి. పి. ఐ. లెఫ్ట్ ఫ్రంట్ అంటూ మరొకటి ఏర్పరచింది. ఇన్నిపార్టీలమధ్య తమదీ ఒక ప్రత్యా మ్నాయపు పార్టీ అని మాజీమంత్రులంటే దానికి ఏమి ప్రతిపత్తి వుంటుంది? వ్యక్తిగత కారణాలతో పార్టీలు పెట్టడం, అసంఖ్యాకంగా పార్టీలు పెరగడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. రెండుగాని, మూడు గాని జాతీయ స్థాయిలోనే పార్టీలుండాలి; అవీ సిద్ధాంతాల, విధానాల ఆధారంగానే వుండాలి. అంతేగాని వ్యక్తుల పార్టీలకు స్థానంలేదు, వుండ కూడదు. తెలుగుదేశం మాజీమంత్రులు తమ కిష్టమైన జాతీయపార్టీలో చేరవచ్చు. అంతేకాని ప్రత్యేకపార్టీ సంకల్పం అనాలోచితం, రాష్ట్రా నికి దేశానికి అనర్థదాయకం!

జనమతం

7-4-1989

18 పేజీలు అజా

జిల్లాకాంగ్రెస్ ఎన్నికలు

వైతశిఖర్ద తవిత గురువారంనాడు (6-4-89 తేదీ) జిల్లాకాంగ్రెస్ ప్రెసి డెంట్ ఎలక్షన్ జరిగింది. 188 మంది సభ్యులకుగా 158 గురు వచ్చారు.

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శుల ఎన్నిక ఈ రోజు జరిగింది. ఫలితాలు యీ క్రింది విధంగా వున్నవి.

అధ్యక్ష అభ్యర్థులు	ఓట్లు
1. బద్దెపూడి వెంకటనారాయణ	105
2. కొమ్మి శేషురెడ్డి	47
ప్రధాన కార్యదర్శి పోటీ	
1. కనుపర్తి నారాయణరావు	111
2. తూములూరు పద్మనాభయ్య	82

నాయుడు పెద్దలరిలుగా పోటీ లేకనే దువ్వూరు బాలరామిరెడ్డి, మన్నె పల్లి హనుమంతరావుగార్లను ఎన్ను కొనిరి.

వర్కింగ్ కమిటీ సభ్యులు 11 మం దిని ఎన్నుకోవలసియుండగా 13మంది పోటీచేశారు. కుడుగుంటి రాఘవరెడ్డి మాత్రం ఓడిపోయారు. తక్కిన 11 మంది గెలిచారు. ఒక్కొకరికి వచ్చిన ఓట్ల వివరాలు: 1. రావిపాటి మహా

50 ఏళ్ల క్రితం ఈ వారం

నంద బోడరి 88, 2. వైపు వీరా రెడ్డి 81, 3. బత్తిన పెదమాళ్ళు నాయుడు 86, 4. గూడూరు వీర్రాఘ వుల నాయుడు 80, 5. తిక్కవరపు రామిరెడ్డి 88, 6. బద్దేపాటి రామి రెడ్డి 80, 7. వెన్నెలకంటి రాఘ వయ్య 80, 8. బత్తిన రామకృష్ణా రెడ్డి 84, 9 వేమూరి శంకరరెడ్డి 79 10. పుల్లంపల్లి సుందరయ్య 84, 11. రాడకొండ వెంకటసుబ్బా నాయుడు 79, 12. కుడుగుంటి రాఘవ రెడ్డి 87.

వరా. వర్కింగు కమిటీ సభ్యుల ఎన్నికలో పాల్గొన్నవారు 114 మంది. ప్రెసిడెంటు కార్యదర్శుల ఎన్నికల్లో వెన్నెలకంటి రాఘవయ్య పాల్గొనలేదు. వర్కింగ్ కమిటీ సభ్యుల ఎన్నికకు అసలే హాజరుకాలేదు.

వెన్నెలకంటి రాఘవయ్యకు వ్యతి రేకంగాను, కుడుగుంటి రాఘవరెడ్డికి అనుకూలంగాను వేమూరు లక్ష్మయ్య, గోపాలరావు, హనుమారెడ్డి, కావేట్ల సుబ్బరామరెడ్డిగారలు తీవ్రంగా ప్రయ త్నం చేశారు. రావిఫలితం కుడుగంటి రాఘవరెడ్డికి 87 ఓట్లు వచ్చినవి.

కాలే పెద్దలు స్థానమల్ గల్లవే
గర్వోన్నతిలా జెందరే
కాలేరీ యివి మూటగట్టుకొని పో
వగా జాలిరే భూమిపై
ఈ రెన్నాళ్ళకు ఎంత కోళ్ళబడి
తింకా కావురోవయ్యా! నీ
దారల్ నీవును దుర్యశఃపలిత మా
వంతైన లోకుందగా.

—విమర్శకుడు.

కోర్టులకూ కాసులులేవా? సిగ్గుచేటు!

నెల్లూరు ప్రధానకేంద్రంగా చిత్తూరు, ప్రకాశంజిల్లాలకు ఎంతో వుపయోగ కరంగా సేవచేస్తున్న ఎ. సి. బి; ఇ. సి. కోర్టులకు నిధులులేవనే కుంటిసాకుతో మార్చినెలనుండి ఎత్తివేయడం చాల శోచ నీయమైన విషయం. 1981 వ సంవత్స రంలో ఏర్పడిన ఈ కోర్టులు 85 కేసులు తీర్పుయిచ్చివున్నాయి. ఇంకను 700 కేసులు విచారణ జరగాల్సివుంది. ఈ కోర్టులు 1992 సంవత్సరంవరకువుండాల్సి వుండగా మధ్యలోనేఎత్తివేయడంవల్ల ప్రజ లకు అసౌకర్యంగావుంది. ఈ కోర్టులవని తీరువల్ల దొంగరవాణా, బ్లాక్‌మార్కెటింగ్ లంచగొండితనం తగ్గుముఖం పట్టాయి. కాబట్టి ఎత్తివేయబడిన ఈకోర్టులను పున రుద్ధరించాలని తత్సంబంధిత ఉన్నతాధి కారులను కోరుతున్నాను.

నెల్లూరు —సీర్ల వెంకయ్య.
ప్రజా ఉచిత సేవా సహాయ సలహా కేంద్రం.

స్వయంకృతాపరాధం

తెలుగుదేశం పార్టీలోనుంచి బయటపడే వ్యక్తుల ఆక్రందల్ని చూస్తుంటే ప్రజలకు జాలేస్తూంది. సానుభూతి కూడా కల్గు తున్నది. ఈజాలి, సానుభూతులు వీరినేమీ రక్షించలేవు. ఈ తెగతెంపులు ఆదిలోనే చేసుకునివుంటే బయటపడేదేదో మొదట్లోనే జరిగివుండేది. అంతటి నిష్ఠురంకంటే అది నిష్ఠురమే మేలని భావించలేకపోయారు. ఇది స్వయం కృతాపరాధం. ఒకర్ని



నిందించి ప్రయోజనంలేదు ఆదిలో పడని జాగ్రత్త ఇప్పుడు పడిమాత్రం లాభ మేమిటి?

తెలుగుదేశంపార్టీ ఆధినేత చేసిన ఆవి రళకృషిద్వారా జరిగిన అపరసృష్టి వ్యర్థ మౌతోందనే అనుమానం కల్గుతోంది.

కాంగ్రెస్‌ను కాదని తెలుగుదేశాన్ని నెత్తి కెక్కించుకుని కావుకున్నదేమిటో బోధ పడడంలేదు కాంగ్రెస్‌కంటే తెలుగుదేశం ఏవిధంగామేలో, ఏవిషయంలో శ్రేష్ఠమైందో అర్థంకావడంలేదు. ప్రజాస్వామ్యమనే మాటకే అర్థం మారిపోయింది. ప్రజాస్వా మ్యాన్ని రక్షించేదెవరు?

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలన్నీ డోలాయమానస్థితిలో వున్నాయి. ఈ సందర్భాన్ని ఉపయోగించుకుందా మనే జ్ఞానంలేక ప్రతిపక్షపార్టీలన్నీ అయో మయంలోపడి తన్నుకుంటున్నాయి. ఎవ రికీ దేశ,సంగతి పట్టడమేలేదు.

నెల్లూరు —పి. నిరంజన్ రెడ్డి.

★

సువృష్టి, సుభిక్షం 'శుక్ల' సూచిస్తున్న శుభాలు!

స్వయంపాకుల శ్రీనివాసులు ఎం. ఎ.,

ఉగాది శుక్రవారమున వచ్చినందున సంవత్సరాధిపతి శుక్రుడయ్యెను. రవిశ సంవత్సరము గురువారమైనందున మంత్రిత్వము గురువుకు చెందినది. ఇట్లు సంవత్సరమునకు 9 మంది అధిపతులలో 7 గురు శుభులు. సౌర చాంద్ర మానముల ననుసరించి శుక్ల సంవత్సరము; బార్హస్పత్య మానమునను సరించి విగ్రహ ఉత్తరమున వృష సంవత్సరము జరుగును.

సంవత్సరాధిపతుల ఫలితములు

శుక్రుడు వత్సరాధిపతి ధాన్యాధిపతి యగుటవలన వర్షములు సంతృప్తికరము, పంటలు బాగుగ పండును. రోగ మరణములు గతముకంటె తగ్గును. స్త్రీలపై అత్యాచారములు పెరుగును.

గురువు మంత్రియు మేఘాధిపతియు అగుటవలన దేశభద్రతకు భంగము కలుగదు. జీవితావసర వస్తువుల వెలలన్నియు పెరుగును.

బుధుడు సేనాధిపతి యగుటవలన సైనిక పటిష్ఠత యుండును.

చంద్రుడు సస్యాధిపతి యగుటవలన నీరధికముగ కావలసిన పంటలు బాగుగ పండును. వన సంరక్షణ, చెట్ల పెంపకము, తోటల పెంపకము జరుగును.

సూర్యుడు నీరస వస్తువులకు; కుజుడు రసవస్తువులకధిపతి యగుటవలన రాగి రత్నములు మొదలగు వస్తువులతోపాటు

- కేంద్రంలో పాలకవర్గానికే మళ్లీ అధికారం.
- దక్షిణాది రాష్ట్రాలలో ప్రతిపక్షాలకు గండం.
- ఇద్దరు ప్రముఖులు దివంగతులవుతారు
- స్త్రీలపై అత్యాచారం. ధరల పెరుగుదల. ప్రమాదాలు అధికం. దొంగల భయం జాస్తి.
- డిసెంబరులో ప్రకృతి బీభత్సం.

కొయ్య ధర పెరుగును. నూనెలు, చెరకు వంటి రస వస్తువుల వెలలు పెరగవు.

జగల్లగ్న వర్షలగ్నములు

జగల్లగ్నము వృశ్చికమై శుభగ్రహములచే చూడబడుటవలన దేశపాలకపక్షము మరల అధికారమునకు వచ్చును. దేశములోని ధాన్య ఉత్పత్తి బాగుంటుంది. దేశమునకు పశ్చిమప్రాంతమున హింస అరాచకము ఉండును. దేశ పూర్వభాగమున కూడ జలప్రళయములు, ప్రాణనష్టములు కలుగును. దేశ ఉత్తరప్రాంతమున బాగుండును. దక్షిణదేశమున పరిస్థితులు కొన్ని మారును. జగల్లగ్నము కుజక్షేత్రమగుటవలన అధిపతులమధ్య వైరభావములు పెరుగును. అధికసంఖ్యలో ప్రజానష్టముండును. వాహన ప్రమాదము లెక్కువ. వర్షలగ్నము వృషభమగుటచే వర్షము, పంటలు తృప్తికరముగానుండును. జూలై, డిసెంబరు నెలలందు వర్షకారణముగ ప్రజారిష్టముండును.

ధరలు

చైత్రమాసమునుండి ఆరునెలలపాటు మెట్టపంటలలో పొట్టుసంబంధమగు ధాన్యములు శనగలవంటి వస్తువులు, సుగంధద్రవ్యముల ధరలు పెరుగును. జ్యేష్ఠ మాసమునందు తొలకర్లు మన ప్రాంతమునకు ప్రారంభమగును. ఆగస్టు నుండి ధరలు డిసెంబరువరకు నిలకడగనుండును, మార్గశీర్షములో (డిసెంబరులో) మనకు వర్షములవల్ల ఆనష్టము కలుగును. జన

—తరువాయి 8 వ పేజీలో

శుక్ల వైభవం

సురభి నరసింహం

వచ్చెనిదే 'శుక్ల' నామ
వత్సరమ్ము వడివడిగా,
తెచ్చెనిదే భూతలాన
పచ్చదనము పరవడిగ॥

పుడమితల్లి ప్రాభవములు
పోడిమితో విలసిల్లగ,
నవపల్లవ కుసుమమ్ములు
నర్తిల్లుచు వర్ధిల్లగ॥

కొమ్మలలో శుకపికములు
నెమ్మదులను రంజింపగ
స్వాగత గీతములుపాడి
రాగలతలు మురిసి ఆడ॥

వివాదాల, విషాదాల
వెలయించిన 'విభవ' పోగ,
వికాసాల, విలాసాల
వికసిల్లుచు జనులువెలుగ॥

అవని తొలిప్రసాదముగ
ఆరురుచుల రసాయనమ్ము
జనులందరు సేవింపగ
జరారుజలు తొలగిపోగ॥

అధికధరలు అణగిమణగి
అవనిజనుల నలరింపగ
ప్రతియింటను నవయుగాది
పండుగయై విలసిల్లగ॥

ప్రాభవములు, వైభవములు,
ప్రకృతియందు పరిఢవిల్ల,
జనజీవన సౌఖ్యమ్ములు
జగతియందు కొల్లిల్లగ॥

చిత్తమ్ములు చివురింపగ,
చిత్రమ్ములు తిలకింపగ,
విత్తమ్ములు, విభవమ్ములు,
వేడుకలను కలిగింపగ॥

కాలగతిని ఒక పాటగ,
[illegible]
ఇంటింటను విరినవ్వులు,
ఇంపుసొంపు వెలయింపగ॥

బుధుల మదులు పులకింపగ
విధుల జనులు నెరవేర్చగ,
కవుల గళము రవళింపగ,
కనుల కాంతి హసియింపగ॥

పైరులతో, సొగసులతో,
పరవశింప కర్షకాళి,
మరుమల్లెలు విరిసిమురియ
మామిడులవె మహినివెలయ॥

తొలి 'ఉగాది' పర్వమ్మున
తొంగిచూచు ఉషస్సుగా
"శుక్ల" నామ వత్సరమ్ము
శుభమందిడ వచ్చెనిదే!

రమ్ము, రమ్ము, వత్సరమా!
రాగరంజిత వసంతమా!
సుఖశాంతుల కలిగింపగ,
శుభములెన్నొ సమకూర్చగ॥

ఆమనిలో నేను

కె. వి. నాగేశ్వరరావు

కలత కారాకులనదిలి కమ్మనైన
క్రొత్త ఆలోచనం లేతచిగుళ్ళతొడిగి
గున్నమామిడివలె మేలుకొందునేను
మధురఫలరసవృష్టి నామనిరచింతు.

—తరువాయి 8వ పేజీలో

కావలి టౌన్ దొంగలకు భూతల స్వర్గమైపోతూంది!

కావలి టౌన్ అన్నం అగ్రహారంలో 31 తేది రాత్రి 8 గంటల సమయంలో వి. రాఘవయ్య అనే వ్యక్తి ఇంట్లోకి ముందు గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి లోపలి కేగారు. ఇంటి కిటికీ కమ్ములు పూడ పెరికి లోపలికి ప్రవేశించి నిద్రపోతున్న రాఘవయ్య దంపతులను లేపి పొడవైతే చంపుతామని కత్తులతో బెదిరించి, వారిదేహనే బీరువా తెరిపించి, వారిని కట్టివేసి తల్పు నగలు మంగళసూత్రాలతోసహా దోచుకుని మూట కట్టుకుని చక్కా పోయారట. పీడ రొపిడీ చేసి పోతూ, పోతూ వారింట్లో వున్న అరటి పండ్లను కుర్రీంగా తిని తలుపులు బిగించి వెళ్ళారట.

కావలి ఈ మధ్యకాలంలో దొంగలకు భూతలస్వర్గంగా మారిపోయిందా అన్పిస్తూంది. టౌన్ లో దొంగతనం జరగని రాత్రి లేదనటం అతిశయోక్తికాదు. రెండేళ్ళకు పైనుంచి ఈ చిన్నటౌన్లో జరిగిన చోరీలసంఖ్య వేలల్లో వుంటున్నదంటేనే, సులభంగా అర్థంచేసుకోవచ్చు. పరిస్థితి శృతిమించి! కొత్త డి. ఎస్. పి. గారు రాత్రిపూట పహరా ను విస్తృతంచేసి, దొంగల భరతంపట్టామని చెప్తున్నారు. ఆయన కృషి ఫలిస్తుందేమో చూద్దాం!

జిల్లావార్తలు

గృహదహనంకేసు కొట్టివేత

విడవలూరు మండలంలోని శ్రీరామపురం గ్రామస్థుడైన ఐర్వేల్ సుందరరామిరెడ్డి ఇంటిపై బెజవాడ దశరథరామిరెడ్డి, బెజవాడ గోవిందురెడ్డి తదితరులు దాడిచేసి, అతనింటిని ధ్వంసంచేయడమేకాక తగుల బెట్టారని విడవలూరు పోలీసులు నమోదు చేసిన కేసును నెల్లూరు సబార్డినేట్ సెషన్స్ జడ్జి శ్రీ విజయభాస్కరరెడ్డి విచారించి కొట్టివేశారు. ఈ కేసులో ముద్దాయిల తరఫున న్యాయవాదులు శ్రీయుతులు పొన్నపోలు మధుసూదనరెడ్డి, పొన్నపోలు సుధాకర రెడ్డి, కోటేశ్వరరావు, అనంత సత్యనారాయణ వాదించారు.

బ్యాంక్ మేనేజర్ల సమావేశం

అల్లూరు మండల ప్ర. ప. కార్యాలయంలో ఇటీవల బ్యాంకి మేనేజర్ల సమావేశం జరిగింది. ఐ. ఆర్. డి. పి. తదితర పథకాలకు సంబంధించి ఈ ప్రత్యేక సమావేశం ఏర్పాటైంది. కోవూరు స్టేట్ బ్యాంక్ (ఎ. డి. బి.) మేనేజర్ శ్రీ ఆర్. గోవిందరావు, కొడవలూరు స్టేట్ బ్యాంక్,

— తరువాయి 10వ పేజీలో

సైదాపురం కార్యకర్తల సభలో ప్రసంగం - పొదలకూరులో పుర్వనం - జనార్ధనరెడ్డి పర్యటనలో పరవళ్ళుత్రొక్కిన ప్రజోత్సాహం

జనార్ధనరెడ్డికి జిందాబాదులు- స్థానిక 'సింహాల'కు జేజే నాదాలు!

పిసిసి అధ్యక్షుడు శ్రీ జనార్ధనరెడ్డి 31 తేది ఒక్కరోజు పర్యటన విజయవంతంగా జరిగింది. ఆయన ఈసారి సైదాపురం, పొదలకూరు ప్రాంతాలను చుట్టారు. పిలుపు కలిగినపుడంతా జిల్లాలోని నాలుగుమూలలా కలియతిరగాలనే సంకల్పంతో పర్యటనల కార్యక్రమం ఏర్పాటు చేసుకుంటున్నారు.

సైదాపురం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంతో ప్రారంభమైన జనార్ధనరెడ్డి పర్యటన, పొదలకూరులో అంకయ్యగౌడ్‌గారి ఆడంబర స్వాగత సంరంభంతో అంతమైంది. మధ్యలో తురిమెర్ల, కలిచేడు, బ్రాహ్మణపల్లి కార్యక్రమాలలోకూడా జనార్ధనరెడ్డి పాల్గొన్నారు.

జనార్ధనరెడ్డితోటి ఆనం సంజీవరెడ్డి, కె. వి. సుబ్బారెడ్డి, జె. కె. రెడ్డి, నువ్వుల వెంకటరత్నంనాయుడు, సి. వి. శేషారెడ్డి, చదలవాడ కృష్ణమూర్తి, గౌస్ మొహిద్దీన్, పనబాక పెంచలయ్య, ఎం.వి. నారాయణరెడ్డి, ఆదిశేషయ్య, మేనకూరు రాధాకృష్ణారెడ్డి, సి. దేవకుమార్‌రెడ్డి, ఎల్లసిరి గోపాలరెడ్డి, ఆసలాయన్నే పురరాము, వేమారెడ్డి రామచంద్రారెడ్డి ప్రభృతులు పర్యటించారు.

పిసిసి అధ్యక్షుడు జనార్ధనరెడ్డి పర్యటన విశేషాలు

రావుల అంకయ్యగౌడ్‌గారి ముద్ర అద్యంతాలు వుండింది.

ఈ పర్యటనలోనేకాదు, ఇటీవల ఇతర చోట్లసైతం ఒక విచిత్రమైన ధోరణి వ్యక్తమవుతున్నది. బయటనుండి వచ్చిన నాయకుడి కంటే స్థానిక నాయకులకు చెప్పే జేజేలు జిందాబాదులతో చెవులు చిల్లులు పడుతున్నాయి. దీన్నిబట్టి అనిపిస్తుంది- జేజే నినాదాలకు స్థానిక నాయకులు ఒక్కొక్కరు ఒక్కొక్క బృందాన్ని ఏర్పాటు చేసుకున్నారా అనిపిస్తుంది. 31 తేది పర్యటనలోకూడా జనార్ధనరెడ్డికి జిందాబాద్‌లు చెప్పారు; కాని అంతకుమించిన పెద్ద గొంతుతో ఎక్కడికక్కడ 'సింహాల'కు జేజే నినాదాలు ఆకాశాన్నంటాయి. ఇటువంటి విషయాలు వ్రాయడం ఆయావ్యక్తులకు అసంతృప్తి కల్గించవచ్చు. దూరంగా వుండి చూచేవారికి, వినేవారికి ఎబ్బెట్టుగా వుంటాయి.

సైదాపురం సభకు కె. వి. సుబ్బారెడ్డి అధ్యక్షతవహించారు. సర్పంచ్ మన్నారపు పిద్దయ్య స్వాగతించారు. రాపూరు సమితి మాజీ అధ్యక్షుడు పి. రాజశేఖర రెడ్డి పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలను

— తరువాయి 10 వ పేజీలో

... అశ్రుతర్పణం

పోతిరెడ్డి కోదండరామరెడ్డి

సర్పంచ్ - పిడతాపోలూరు
(ముత్తుకూరు మండలం).

25-3-89 తేది స్వర్గస్తుడైనాడు

వారి పుణ్యాహవాచనం

12-4-89 తేది బుధవారం పిడతాపోలూరులో మా స్వగృహమున జరుగును కాపున బంధుమిత్రులు తెలియగోరుతాము.

తల్లిదండ్రులు : పోతిరెడ్డి దశరథరామరెడ్డి - శ్రీదేవమ్మ
తమ్ముడు : చంద్రశేఖరరెడ్డి
అక్కలు : ఇందిరమ్మ, కళావతి
బావలు : ఈదూరు రామచంద్రారెడ్డి, జులుమూడి చంద్రశేఖరరెడ్డి.

నెల్లూరు చుట్టుపక్కల
విమర్శకుడు

జనార్ధనరెడ్డి

పి సి సి అధ్యక్షుడు శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి 8 తేది ఉదయం జిల్లాకు వస్తారు. ఆరోజు గూడూరు, సూళ్ళూరుపేట, ఆ ఋ కూరు, గ్రిద్దలూరు, వెంకటగిరి, కలిగిరి, రాపూరు తదితర గ్రామాలలో పర్యటిస్తారు.

7 తేది ఉగాది సందర్భంగా నెల్లూరు ఇందిరా కాంగ్రెస్ భవనంలో వేదపఠనం పంచాంగశ్రవణం; వచ్చిన వారందరికీ ఉగాదిపచ్చడిఇచ్చింది, ఆ రోజు వచ్చిపోయిన వారేకాదు, రెవ్వం తప్పకూడా వచ్చి పోయేంత సుదీర్ఘపఠనపఠనం చేయించారు. ఎన్టీఆర్ పై పిసిసి ప్రచురించిన ఒక కరపత్రం విడుదల చేశారు. సాయంత్రం కోవూరులో పెద్దసభలో పాల్గొని, రేపు ఉదయం ఒంగోలుకువెళ్తారు శ్రీ జనార్ధనరెడ్డి.

రామనారాయణ రెడ్డి

కోస్త మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి 8తేది నెల్లూరు వస్తున్నారు. వారం రోజుల కార్యక్రమం. 8 ఉదయం నెల్లూరు సాయిబాబా దేవాలయంలో అర్చన; 9 తేది వెంకటాచలం, మనుబోలు, సైదాపురం, రాపూరు; 10 తేది చ క్రి ప ల్లి, రేజర్ల, ఆయాదుపల్లి, చిత్తలూరు, ఉదయగిరి పాడు, కలువాయి; 11, 12 తే దు ల లో ఏడాదుకుపోయి తిరిగి 13 తేది జిల్లాకు వస్తారు. ఆరోజు కావలి, గౌరవరం, కోవూరు పల్లి, బోగోలు, నెల్లూరు రైలీ, మనుబూరు పొదలకూరు; 14 తేది నవాబుపేట, గుడి పల్లిపాడు, నరసింహులకొండ, వెల్లంటి వగైరావగైరా; 15 తేది నె ల్లూ రు లో ప్లానింగ్ బోర్డు మీటింగు. రాత్రికి చార్మినార్ ఎక్స్ ప్రెస్ లో రాజధానికి తిరుగు ప్రయాణం.

పునీతం!

నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారి సేనయ్య సేనను కాంగ్రెస్ లో విలీనం చేసుకున్నట్లు అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె. ఎన్. సింగ్ ప్రకటించారు. శ్రీనివాసులు రెడ్డి, రాజగోపాలరెడ్డి తమ శాసనసభ్య త్వాంకు, పుచ్చలపల్లి పెంచలయ్య తన పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామాలిస్తా రనికూడా సిం గ్ గా రు ప్రకటించారు. ఆయన అంతటితో ఆగలేదు; శ్రీనివాసులు రెడ్డి విలీనం మనకు ఉగాది కానుక ట!

తనసేన కాంగ్రెస్ లో విలీనంకావడం మరలా తల్లిఒడిలోకి చేరినట్లుగావుందని శ్రీనివాసులురెడ్డిగారి వ్యాఖ్య. అవాడిలో వొదిగి, అక్కల్లిపాలు ఎన్నిసార్లు త్రాగాడో, ఎన్నిసార్లు ఆ చన్నునే గుద్దాడో మనకు తెలుసు; ఢిల్లీ ప్రభుత్వంకేమితెలుసు!

శ్రీనివాసులురెడ్డి కాంగ్రెస్ చేరికపై భిన్నాభిప్రాయాలున్నాయి. ఆయన చేరికే జిల్లాలో కాంగ్రెస్ కు ఎదురేవుండదని కొందరి తత్వవేత్తల నమ్మకం. నిన్నటివరకు సంస్థను, వి శ్వా స పా త్రం గా నమ్ముకొని సేవచేస్తున్నవారు, ఇటువంటి అవ కాశవాదులను చేర్చుకున్నందువల్ల. నిజ మైనవాంఛతో నీడగా పోరాడని కొందరి అభిప్రాయం. సేనయ్య చేరికతో జిల్లాలో కాంగ్రెస్ బలపడుతుందో బజారుపాలౌతుందో చూడాలి!

వ్యక్తిగతంగాగాని, లేక మ రె వ రి కోసమోగాని శ్రీనివాసులురెడ్డిని మేము వ్యతిరేకిస్తున్నామనే అపోహ వుండనవసరం. కాని మా వ్యతిరేకతంతా శ్రీనివాసులురెడ్డి మీద కాదు, అ త ని అవకాశవాదం, అ వ క్రి ం క వు కార్యకలాపాలమీదనే. నమ్మండి నమ్మకపోండి, నిన్న నేడు రేపు మా దృక్పథం మైలి దృఢంగా ఇదే!

ఎస్. పి. భాస్కరయ్యపై కేసు కొట్టివేత

ఇదివరకటి నె ల్లూ రు ఎ. ఎస్. పి. ప్రస్తుతం కృష్ణాజిల్లా ఎస్. పి. శ్రీ ఎం. భాస్కరయ్య, మరొక 18 మంది పోలీసు అధికార్లపై క లు వా యి సబిన్స్పెక్టర్ కె. వి. రెడ్డి దాఖలుచేసిన ప్రైవేటుకేసును జిల్లాజడ్జి శ్రీ ఎస్. జయరామరెడ్డి త్రోసి వేశారు. ఒక వారపత్రిక సంపాదకుడి భార్యపై అత్యాచారం చేయబోయాననే నెపంతో తనను అరెస్టుచేసి హింసించా రనే నేరారోపణలతో కె. వి. రెడ్డి ఈ కేసు దాఖలుచేశారు.

ఈ కేసులో భాస్కరయ్య, ఇతర పోలీ సాకీసర్ల పక్షాన శ్రీ పొన్నవోలు మధు సూదనరెడ్డి, సుధాకరరెడ్డి వాదించారు.

పిడతాపోలూరు హత్య- నిందితులెవరో తేలలేదు!

పిడతాపోలూరు స ర్పం చ్ శ్రీ పి. కోదండరామరెడ్డి హత్యకు అసలు కారకు లెవరు, కారణమేమిటన్న విషయంలో పోలీసు ఇంకా ఒక నిర్ధారణకు వచ్చినట్లు లేదు. కాని హత్యానేరంలో పాలుపంచు కున్న ముఖ్య నిందితులను మాత్రం పోలీ సులు పట్టుకోగల్గారు. మరొక రెండుమూడు రోజులలో అసలు నిందితులెవరో, హత్యకు కుట్రపన్నిన, వెనుకవుండి నడిపించినదెవరో తేలిపోతుందని పోలీసు అధికారులు నమ్మ కంగా చెప్తున్నారు.

లాయర్ల సదస్సు

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ నెల్లూరుశాఖ ఆధ్వర్యంలో 8 తేది తిరుపతి రోజావాలతో ''మానవ హక్కులు, న్యా య ప రి పా ల న, పోలీసు దాష్టీకంలో చావులు'' అన్న అంశంపై సదస్సు జరుగుతుంది. న్యాయవాది శ్రీ పి. వి. రమణారెడ్డి అధ్యక్షిస్తారు; శ్రీకృష్ణ దేవ రాయ విశ్వవిద్యాలయంలా ప్రొ సె స ర్ డాక్టర్ మహమ్మద్ గౌస్ ముఖ్య అతిథి.

ప్రమాదపు చావులు

గత 28 తేది చర్లాపట్టి ఎల్ ఐ. సి. ఆఫీసు ఎదురుగా ఒక ముసలమ్మను ఒక లారీ వెనక క్షేమంగాచేర్చింది. ఆ అభాగ్యు రాలెవరో గుర్తింపబడలేదు.

స్పిన్నింగుమిల్లు ఐ ఎ న్ టి యు సి కార్మికసంఘం అధ్యక్షుడు వి. కందస్వామి (40) 8 తేది సాయంత్రం డ్యూటీ పూర్తి చేసుకొని పొదలకూరురోడ్డు సిలోన్ కాలనీ లోని తన ఇంటికి సైకిల్ లో పోతుండగా ఒకలారీ అతని ప్రాణంతీసింది. ఇద్దరు పిల్లలున్నారు; భార్య గర్భవతి.

29 తేది మధ్యాహ్నం శ్రీరంగ కాలనీ వద్ద ఒక ఫూల్ డ్రింకు వ్యాను ఒక వృద్ధు రాలిని చితకతంపింది.

6 తేది మధ్యాహ్నం ట్రంకురోడ్డు ఎం. జి. బ్రదర్స్ సమీపంలో ఎనిమిదో నంబరు టవున్ బస్ ఒక ఆటోను మరుసు కున్నది. ఆటో తల పగిలింది, కాలు విరిగింది; ఆటో డ్రైవరుకు, ప్రయాణీకు లికి మంచిదెబ్బలు.

చల్లాయానాదుల సొమ్ము- ఎం. డి ఒ. వివరణ

ఇందుకూరుపేట సమితిలో చల్లాయానా దులకు చెందవలసిన సొమ్మును గుటకాయ స్వాహా చేశారన్న మావార్తపై ఆ ఎం డి ఒ శ్రీ డి. బసవనాగయ్య సుదీర్ఘమైన వివరణ పంపారు. ఈ పథకంలో అవి నీతి దుర్వినియోగం ఏమీ జరగలేదన్నది ఆయన వాదన; అందుకు స మ ర్థ న గా ముగ్గురు సర్పంచ్ ల పేరుతో సంతకాలు లేని ప్రకటనకూడా పంపారు.

ప్రభుత్వ పథకంలో దుర్వినియోగం లేకుండా అందాల్సినంత మొత్తం ఆ నిరు పేద చల్లా యానాదులకు అందివుంటే మా వార్తను, వ్యాఖ్యలను ఉపసంహరించు కోవడానికి వెనుకాడము. కాని, రువార్తను పథకం అమలైన గ్రామాలలోని సర్పంచ్ లందరూ ఎందుకు ఖండించలేదు? వారా పత్రికటనపై సంతకాలు పెట్టడానికి ఎందుకు నిరాకరించారు? యానాదులకు పచ్చిగడ్డి, ఎండుగడ్డి ఇంకా సరఫరాకాలేదని ఎండిఓ గారే చెప్తున్నారు. అందుకు కారణమేమి? చెల్లకు ఇవ్వాల్సినసొమ్ము, ఇప్పటికైనా యానాదులకు అందిందా?

ఈ విషయమై యానాది సంక్షేమ సంఘం జరిపిన దర్యాప్తులోనూ, స్వాహా జరిగినట్లు తేలిందట. కాగా విచారణకి లావడానికి కారణమేమి?

విమర్శ వచ్చిందని ఉత్తరవడి, తప్పు కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేయడం కాదు. నిరుపేద, అమాయక చల్లాయానా దుల సంక్షేమానికి ఉద్దేశించిన పథకాలలో నైనా అధికారులు చేతివాటం తగ్గించుకో గల్గాలి!

మరణాలు

కొడవలూరు మండలం అధ్యక్షుడు శ్రీ కోడూరు శ్రీరంగారెడ్డి, కోవూరు సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ కోడూరు శ్రీనివా సులురెడ్డి అన్న శ్రీ కోడూరు వెం క ట కృష్ణారెడ్డి (70) హెమరేజ్ తో అస్వస్థులై వుండి 6 తేది కన్నుమూశారు. వెంకట కృష్ణారెడ్డి సౌమ్యుడు, వివాదరహితుడు. ఆయనకు ఇద్దరు భార్యలు, ఇద్దరు కుమా రులువున్నారు.

• • •

ఫిలింఫీల్డుమొదలు పార్లమెంటరంగంవరకు; పాఠశాలలు, హాస్టళ్ళ నిర్వహణనుండి మానోయాక్టింగ్ వరకు అన్ని రంగాలలో అనుభవంగలిగిన ఆల్ రౌండరు, స్నేహ శీలి శ్రీ పేర్నేటి గోపాలరెడ్డి తల్లి రామ సుబ్బమ్మ (80) 8 తేది నెల్లూరులో కాల ధర్మం చెందింది. గోపాలరెడ్డి తండ్రి జన వరిలో దివంగతులైనారు.

కృష్ణారెడ్డి సోదరులు, కుటుంబీకులకు; రెండుమాసాల వ్యవధిలో తల్లిదండ్రు లిద్ద రిని కోల్పోయిన గోపాలరెడ్డికి మా సంతా పం తెలియజేస్తున్నాము.

నీటిమట్టం

సోమశిల

2.79 టి. ఎం. సి. (264.69 అ.)	
దిగువకు విడుదల 960 క్యూ.	
కనిగిరి రిజర్వాయరు	16.50 అ.
సర్వేపల్లి రిజర్వాయరు	1.85 అ.
నెల్లూరు చెరువు	12.90 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకు (పాతవి) పుట్ల	2700.00
,, (క్రొత్తవి)	1800.00
ఐ. ఆర్. 20 (కొత్తవి)	1750.00
మొలగొలుకు బియ్యం-	
(పాతవి) (70 కి)	880.00
,, (కొత్తవి) ,,	280.00
బంగారు సవర (8 గ్రా.)	2400.00
వెండి 10 గ్రా.	68.00

సూళ్ళూరుపేట డి॥ ము॥ కోర్టులో

E. P. No. 38/80 V. O. S. No. 36/68

గ్రామపంచాయితి, సూళ్ళూరుపేట -వాది/డి హో.

Vs.

మారంరెడ్డి పాండురంగారెడ్డి -ప్రతివాది/జె. డి. ఆర్.

ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 10.4.89 తేది ఉ॥ 10గం॥ మొదలు సా॥ 5 గం॥ వరకు డిస్ట్రిక్టు మునసబుగారి వ ల న డిస్ట్రిక్టు మునసబు కోర్టు ఆవరణములో బహిరంగముగా వేలము వేయబడును.

షెడ్యూలు :- నెల్లూరు డి॥ రి॥ యిలాకా సూళ్ళూరుపేట స॥ రి॥ లో చేరిన కాదలూరు గ్రామములో ప్రతివాది (జెడిఆర్) హక్కు అనుభవంగల

వ. నం.	పట్టా నం	సర్వే నం	విస్తీర్ణము మెట్ట లేక మాగాణి			వాది విలువ అమీనా విలువ
1)	65	187/8.సి	ఎ 1.60	0.464	హె పుం॥	1060/-
2)	65	147/8	ఎ 1.04	0.416	హె పుం॥	1040/-
3)	65	172/2	ఎ 0.69	0.276	హె పుం॥	690/-
4)	65	172/5	ఎ 0.35	0.140	హె పుం॥	350/-
5)	65	157/2	ఎ 2.30	0.920	హె నం॥	2800/-
6)	65	157/5	ఎ 0.60	0.240	హె నం॥	600/-
	మొత్తము		ఎ 6.04	2.666	హె రు.	6640/-

-వి. సుందరరాజు
వాది తరఫు అడ్వకేటు

సభ్యత-నిర్లిప్తత (మొదటి పేజీ కొరవ)

ఎమ్మెల్యేలకు తెలియజేశారు. లోపాలుంటే పూడుకునేవిధంగా ప్రతిపాదించారు. తన నియంతృత్వమే, తన పార్టీలో ప్రజాస్వామ్యం క్రింద చెలామణి కావాలని సూటిగా చెప్పారు.

ఎన్నికలలో పెద్దిరెడ్డిల్లు ఉమ్మడిగా పనిచేసేవారికి అవకాశమని అయన చెప్పినా. అయన ప్రసంగం విడుదల చేసిన తర్వాత ఎమ్మెల్యేలలో భయాలు ఉపశమించనంపోయి, మరింత పెరిగిపోయాయి. దీనికితోడు అనుమతి పేరుతో బయటకు వెళ్ళిపోయిన మాజీమంత్రుల కార్యకలాపాల ప్రజాభిప్రాయాన్ని అర్థించలేకపోతున్నాయి. ముగ్రగిన వర్మనాథం వచ్చినా, రాష్ట్రంలో ఏది ప్రత్యేక పార్టీకి ప్రతినిధి రాలేకపోతుందన్న ఆశ ఎవరిలోనూ కల్పించలేదు. పార్టీ నుంచి బయటపడిన మాజీమంత్రులు కాంగ్రెస్‌తో చేతులు కలుపుతారని భయపడుతుండిన దేశం నాయకులు కూడా ప్రత్యేక పార్టీ అనేసరికి హమ్మయ్య అనుకున్నారు. వీరు కాంగ్రెస్‌లో చేరితే, కనీసం మూడునాలుగు జిల్లాలలో పార్టీ యంత్రాంగం నిర్వీర్యమై ఎన్నికలలో ప్రతికూలం ఏర్పడి వుండేది. కాని మాజీ మంత్రిత్రయం తమ బలాన్ని అధికంగా, కాంగ్రెస్ బలహీనతను తక్కువగా అంచనా వేసుకుని భస్మాసుర హస్తం తయారీ చేసుకుంటున్నారు.

కాంగ్రెస్‌పార్టీ పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగాలేదు. పిసిసి అధ్యక్షుణ్ణి మార్చాలనే ఉద్యమానికి కేంద్రం బ్రేకులు వేయకపోవడంతో అందరిదృష్టి దానిపైనే కేంద్రీకృతమై పోయింది. తమ సమయాన్ని, ఎత్తుగడలను, శక్తిని అధికశాతం నాయకులు ఇందుకోసమే వెచ్చిస్తున్నారు. ఫలితంగా వెంగళరావు స్థానంలో జనార్దనరెడ్డి నియామకం జరగగానే వెల్లివిరిసిన ఉత్సాహపు వదనాలు పిల్లగాలులుగామారి ఎవ్వరు స్మరించనిపోయాయి. వెంగళరావు, తన వర్గం, కేంద్రంలో కె. ఎల్. సింగ్, తెలంగాణా నాయకులు, కె. ఎస్. రావు వంటివారు పి సి సి మార్పుకోసం చేయని ప్రయత్నంలేదు. అయితే అనూహ్యంగా పి. వి. నరసింహారావు ఆశీర్వాదం లభించడంతో జనార్దనరెడ్డి నిమ్మళంగా వున్నారు. తన పదవికి ముప్పులేదనే ధీమాతోనే ఆయన ఏప్రిల్ నెలాఖరు వరకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటన కార్యక్రమం రూపొందించుకున్నారు.

పి సి సి విషయమై పత్రికలలో రోజుకొకరకంగా వార్తలు వెలువడుతున్నాయి. ఇవి కాంగ్రెస్‌కార్యకర్తలలో అయోమయం సృష్టించడంతో పాటు, పార్టీ ప్రతిష్ఠకూడా పలచనైపోతుంది. పి సి సి అధ్యక్షుణ్ని మార్చడమో, లేక యధాతథంగా కొనసాగించడమో అన్న నిర్ణయం వెంటనే తీసుకోకపోతే, పార్టీకి జరిగేనష్టం ఎవరూ పూడ్చలేరన్నదిమాత్రం వాస్తవం!

ఇల్లు అమ్మబడును

నెల్లూరు రాధా సినిమా హాలు వీధిలో మాకు సంబంధించిన మిద్దె యిల్లు అమ్మబడును. వివరములకు ;

పి. బ్రహ్మయ్య
శ్రీలక్ష్మి టెక్స్‌టైల్స్, కాపువీధి-నెల్లూరు
వి. రామచంద్రరావు
స్వప్న హోటల్ ఎదురు-నెల్లూరు

బాడుగకు

సుబేదారుపేట రోడ్డులోని విజయలక్ష్మి కాంప్లెక్స్‌లో స్టీల్‌ఫ్యాక్ట్ క్లియరింగ్ హౌస్ వుంచబడు — వివరాలకు కాంప్లెక్స్‌లోగాని, 16/294సుబేదారుపేట కొండారెడ్డిగారిని— ఫోన్: 7699 విచారించండి.

ప్రకటన

నెల్లూరు వస్త్రేఖాన్‌పేట, పెంటెంవారి వీధి కాపురస్థులు టెంగళపట్టు సంజీవమ్మ కలాసు జానకమ్మ కలాసు రమణయ్య కలాసు జయమ్మల దత్తపుత్రిక కలాసు శ్రీలత తరపున వారం అడ్వొకేటు ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా-మాకున్నూ కలాసుజయమ్మకున్నూ, కలాసు రమణయ్యకున్నూ, సదరు రమణయ్యల దత్తకుమార్తె కలాసు శ్రీలతకున్నూ జాయింటు హక్కు అనుభవము కలిగిన ఈ క్రింది షెడ్యూలు ఆస్తిపై చెప్పబడిన రమణయ్య, జయమ్మలు విక్రయించుటకు, సదరుఆస్తిపై, అప్పులు చేయుటకు ప్రయత్నించు చున్నట్లు తెలియుచున్నది. అట్లు వారి నుండి సదరు ఆస్తిని ఎవరు కొనుగోలు చేసినను, సదరు ఆస్తిపైన అప్పులు ఇచ్చిననూ, మమ్ములను మా హక్కులను బద్ధగించనేరవు.

షెడ్యూలు : నెల్లూరుటౌను, వస్త్రేఖాన్ పేట, పెంటెంవారి వీధి వార్డు నం. 23 డోర్ నం. 604, 605 సుమారు 24 అంకణముల కాళీస్థలంలో 8 అంకణముల మిద్దె యిల్లున్నూ మరియు 5½ అంకణముల మిద్దె యిల్లున్నూ 6 అంకణముల రేకుల షెడ్డున్నూ ఈ ఇళ్ళకు సంబంధించి 4 వాంటే లెట్రిన్లు బాత్‌రూములు పై కను పరచిన ఆస్తికి హద్దులు : తూ) రాజవీధి ప) గుర్లూరు శ్రీరాములు ఇల్లు, గోసు రమణారెడ్డి ఇల్లు ద) నారపనేని సుధాకర్ ఇల్లు ఉ) రాజవీధి

వి. గోపాలరెడ్డి, అడ్వకేటు.

• బాష్పాంజలి •

తన ప్రేమాదరణతో, వాత్సల్యంతో అందరికి ఆప్తుడై,
అభిమాన పాత్రుడై, కంటికి దీపమై, ఇంటికి వెలుగై,
అందరి హృదయాలను దీప్తిమంతం చేసిన

పచ్చిపులుసు సురేంద్రనాద్ గుప్తాగారు

అకస్మాత్తుగా మూడుపదుల వయస్సులో
29-3-89 తేది బుధవారం
మమ్ములనందరినీ శోకసాగరాన ముంచి
దైవసాన్నిధ్యము పొందిరి.
12-4-89 తేది బుధవారం శిలోద్వాసన
13-4-89 తేది గురువారం పొత్తర్లు -వైకుంఠసమారాధన
కర్మక్రియలు స్టోన్‌హౌస్‌పేట, పప్పులవీధిలోని
మా స్వగృహమున జరుగును, బంధుమిత్రులు తెలియగోరుతాము.
సురేంద్రని ఆత్మశాంతికై పరమాత్ముని ప్రార్థించే-

తండ్రి : సుబ్రహ్మణ్యంగుప్త తల్లి : సరోజనమ్మ భార్య : కల్పన
పుత్రులు : సందీప్, సంజయ్ సోదరులు : రవీంద్రనాథ్ గుప్తా,
భానుప్రసాద్‌గుప్తా మరదలు : పద్మజ చెల్లెళ్లు : స్వర్ణలత, సుమలత,
బాలసులోచన బావలు : బి.వి.ఆర్. కుమార్, ఆర్. బాలగోపాల్
మరియు బంధుమిత్రులు.

శివారెడ్డి పద్యాలు

మంచివాడు ముఖ్యమంత్రి

మంచివాడు ముఖ్యమంత్రి నేదురుమల్లి
ఎక్కువైతే దాహమెక్కువౌను
యేదేమన్న నింగికెగయాలనుకొనరు
అది తెల్సుకుంటె వద్దువద్దు!

వదవకొనడు అన్న వదువాట్ల అగచాట్లు
యున్న అన్నిగాను యేతికొచ్చె
నా చెత్తితెరచినా యుంపాత్తిందు
అవసరమ్ము కష్ట అంతొయుంతొ!

కాకెక్కువద్దు కాకాస్త్రీతోవద్దు
కావిగుప్తదెన్నో కట్టవద్దు
ఎన్నివున్న పైకి ఎక్కురానెరాదు
దాహమెక్కువైతె దప్పితెయదు!

వీలావు యింతకాలము
రాలు ముఖ్యమంత్రివదవి సైగ్గాదిగిరా
వీరాగ వెళ్ళేరాతో
వీతోగదనైన యుకరాళియ్యా'

ఎవడు మంత్రులైన యెవడుగానదులైన
వైయ్యపైసలేదు నాకులాఠం
గోకుతుంట ప్రొద్దుటో రాంచిసుబ్జీ
వృద్ధ అంబుకాన్ని

జయలలిత

అల్లరిమూక తమిళులు
తల్లీ జయలలిత యెద్నొతలదూర్చితివి, ఎ
న్నాళ్ళీకార భరింతువు,
కళ్ళుమూసుకోని కాంగ్రెసుబెస్టూ!

జనార్దన రెడ్డి

రాత్రివగలు వాక చెరంది కాంగ్రేసంటె
అరవరానిశక్తి ఆదినుండి
కొవెవోదు యింక వుటుకతోవచ్చింది
ఏరా జనార్దనయ్యా! ఏదిగూడ!

శీనయ్య

శ్రీనివాసులురెడ్డి! వేరాలనివుండ
సీతకాంగిరెస్లో, విజయ, యైత
రాష్ట్ర కాంగిరేసు ప్రతిసెంట్ను తోమారు
కలుసుకుంట కవిని సెంవు, వుంట!

ఫర్కార్ నివేదిక

వోయిందాన్నిగూర్చి ప్రొద్దుపోనవమ్మ
గోకుడాడు పెద్దగోల రాష్ట్రీ
కాన్నిపకలా కీడి సాధించెదేముంది.
తిన్నదింగిరెట్ట తిక్కవెగలు!

విదవరాని రావణ విర్లోష్ణి అంటాదు
మాటపోనివాడు మనప్రదాని
కొను కాదన్న అధికారమేముంది!
వశ్తితిరిత్సు రామపక్షమంది!

ఎక్కుకాదు సీటు యెక్కుయెక్కుకముంద
తప్పలేకుకాదు తదవతదవ
వాక చెరచ్చరాష్ట్రి, వాచిగేదేముంది
కాకపోతె కొంత కాలక్షేపం!

కాంగ్రెసు
(3వ పేజీ తరువాత)

అక్కడ తాను రెక్కలు కట్టుకొని వాలి, కాంగ్రెస్ వాదుల వెనుక ఎల్లవేళలా ప్రదేశ్ కాంగ్రెస్ వున్నదనే ధీమాను కల్గించాడు. అంతేకాదు, పూర్వం తనపట్ల సదభిప్రాయం లేదనుకున్నవారిని, తన వ్యతిరేకులని తెలిసిన వారిని సైతం స్వయంగా కలుసుకొని వారి ఆశీర్వాదాలు, సహాయ సహకారాలు అపేక్షించి, తాను వర్గాలకు అతీతుడనే భావం కల్గింపగలిగాడు. తనకు స్వంతవర్గమంటూ లేదని ఆయన స్పష్టంగా ప్రకటించాడు. జనార్దనరెడ్డిలో వచ్చిన మార్పే, రాష్ట్రానికో కార్యకర్తిమంలో మాజీ ముఖ్యమంత్రులందరు మొదలు అన్ని ప్రాంతాలు అన్ని వర్గాల నాయకులు ఏకొన్ముఖంగా పాల్గొని ఆది మన విజయమగుటకు దోహదమిచ్చింది. విజయవాడ శాసనసభ్యుడు వంగవీటి రంగా రావు దారుణ హత్య సమయంలోగాని, హైదరాబాదులో రాయలసీమవారి ధర్నా సందర్భంలోగాని జనార్దనరెడ్డి ముందు నిలిచాడు. జిల్లా కాంగ్రెస్ సంఘాలకు నిత్యం వీటో ఒక కార్యక్రమాన్ని ఇస్తున్నాడు; దాను ఒక పద్ధతి ప్రకారం ప్రతిజిల్లా పర్యటిస్తున్నాడు. ఐదు నెలల్లో కాంగ్రెసుకు అనుకూలంగా అపూర్వమైన వాతావరణాన్ని ప్రతిష్ఠించగలిగాడు జనార్దనరెడ్డి.

కాని ఏ మీ లా భ ం నాలుగు నెలల తర్వాత జస్టిస్ వర్గం ప్రకటిస్తే అగంటేసి దానికి బ్రేక్ వేశాడు. అది ఇంకా సస్పెన్సులోనే వుంది. అప్పుడనలు జనార్దనరెడ్డినే పీకిపారేసి మరొకరిని అధ్యక్షుడ్ని చేస్తారంటూ రోజూ పత్రికలద్వారా పుకార్లు వ్యాపింపజేస్తున్నారు. లోపు పా టు లు తెలిసినవాళ్ళు ఈ వదంతులకు మోసపోరు, పొరపాటు పడరు అనుకోండి; కాని సామాన్య కాంగ్రెస్‌వాదులు నిరుత్సాహులు నిర్వీర్యులైపోయే అవకాశం వుంది. జనార్దనరెడ్డిని మార్పించాలనే కుట్రలో ఇద్దరు కేంద్ర మంత్రులు, వ్యాపారానికి పదవిని ఆలంబనం చేసుకోవడం తప్ప సేవలు కాంగ్రెస్ సాంప్రదాయాలులేని ఒక ఎం.పి., తన జిల్లాలో తన కులంవారి మధ్యకే పోలేని స్థితిలోవున్న మరో ఎం.పి. వగైరా కొందరు ఢిల్లీలో కూర్చుని పురదర పెరుతున్నట్లుంది. కాని అంధ్రుడైన మరో కేంద్రమంత్రి మాత్రం జనార్దనరెడ్డిని మార్చడం వివేకవంతమైన చర్య కాదని నిర్మొగమోటంగా సలహా యిస్తున్నారు.

ఢిల్లీలో జరిగే గూడుపుఠాణీలు, కుట్రల కొంపలు మునిగిపోతాయని, జనార్దనరెడ్డి తొలగింపబడరాదని భావించే అవివేకులెవరూలేరుగాని, తెలుగుదేశంలో ముసలం పుట్టి, దాన్ని వుపయోగించుకొని ఐక్యంగా వుండి పార్టీని పటిష్ఠం గావించుకోవలసిన విలువైన ఈ సమయంలో కూడా పెద్దలకు ఈ బుద్ధిమాలినపనులేమిటా అని విస్మయం కలుగుతుంది. ఈ సారి పార్లమెంటులో కాంగ్రెస్ మెజారిటీ పొందగలదా లేదా అనే భయసందేహాలున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశాలు మెరుగైనాయని ప్రతిఒక్కరూ అంగీకరిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర కాంగ్రెస అధ్యక్షతలో ఇంతలోనే మార్పు రావాలనే విచ్ఛిన్నకరశక్తుల కార్యకలాపాలను అరికట్టి, కార్యవర్గాన్ని ప్రకటించి, ప్రధాని రాజీవ్‌గాంధీ, కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం జనార్దనరెడ్డికి అండగా వున్నారనే అభిప్రాయాన్ని ప్రజల్లో, ముఖ్యంగా కాంగ్రెస్ వాదుల్లో కల్గించడం అవసరం. కుల, ప్రాంతీయ విభేదాలతో చీలికపేలికలుగావున్న నేటిసమయంలో ఏ ప్రాంతానికి చెందకుండా ఏ దురభిమానమూలేకుండా కొత్త మధ్యమార్గంగా పోగలిగిన వ్యక్తి జనార్దనరెడ్డి. ఇప్పుడు మార్పు ఆలోచన ఏదైనా కలగడమంటే రాష్ట్రంలో కాంగ్రెసుకు మరొకసారి తిలోదకాలిచ్చుకోవడానికి దోహదమివ్వడమే అవుతుంది! ★

ఆమనిలో నేను
(4వ పేజీ తరువాత)

కావులందించు పిరతాటి పూవులట్లు
ఆశలలరించి మంచి విశ్వాసమంచి
కాసరికొసరుచు కూసిన కోకిలవలె
ఆలపింతును మేలురాగాలనిపుడు.

మనసుతరువున కారాకు రాగ్గిరాలె
బుద్ధిలతిక పరిక్రాంతి పూలుపూచె
చిత్తపిగురొత్తి 'బ్రహ్మమై' వెలుగుచుండె
అహము దురురాజకోలతో సంచరించేదు.

నవ వసంతము సుఖజీవనము నొసంగ
శమదమమ్ములు దిత్తవిక్రాంతిపీయ
నిర్మలానందతత్వమ్ము నిలుపుకొనుచు
సంతసమొసగంతు నేను నా అన్నతూమి.

శుక్లశుభాలు

(4 వ పేజీ తరువాత)

వరి మొదలి నూనెలు, విలాసవస్తువులు ప్రత్తి, వంటవెరకుల ధరలు పెరుగును.

ఆర్ద్రికార్తె

జూన్ నెల 22 వ తేదిన పగలు ఆర్ద్రికార్తె ప్రవేశమగుటవలన వస్త్ర గృత్తి పుష్కలముగ నుండును. జీవన ప్రమాణము పెరుగగలదు.

మౌఢ్యమి

29-2-1989 వ ప్రారంభమైన శుక్రమౌఢ్యమి మేనెల 2వ తేది వరకుండును. మరల తేది 16-1-90 మొదలు 21-1-90 తేది వరకు వుండును. 26-6-89 తేది నుండి గురు మౌఢ్యమి ప్రారంభమై తేది 28-6-89 వరకు వుండును. వివాహాది శుభకార్యములు ఈదినములందు నిషిద్ధము.

కర్తరి

తేది 11-5-89వైశాఖ శుక్ల షష్టి గురువారము మొదలు వైశాఖ బహుళ నవమి వరకు, తేది 29-5-89 వరకు నిజకర్తరి. గృహనిర్మాణాది పనులన్నియు ఈదినములందు చేయకూడదు.

గ్రహణము

మాఘ శుక్ల పూర్ణిమ శుక్రవారము తే 9-2-1990 దిన రాత్రి 11-50 గం. నుండి 2-25 గంటల వరకు పూర్ణ చంద్ర గ్రహణము. ఆశ్లేష నక్షత్రమువారు చూడకూడదు.

మకరసంక్రాంతి

పుష్య బహుళ తదియ ఆదివారము తే 14-1-1990 తేది ఉదయము 10-00 గంటలకు మకరసంక్రమణము. ఉత్తరాయణ పుణ్యకాలము. ఈ సంక్రమణ సమయమునుబట్టి మనదేశమున కొన్ని మంచి చెడు ఫలితములు కలుగును. ఇద్దరు ప్రముఖుల వియోగము; బంగారు, రత్నములు, అపరాలు, వస్త్రముల వెలలు పెరుగును. క్రూరజంతువుల సంఖ్య తగ్గును. దొంగలభయ మెక్కువగును. పంటలు దక్కగఫలించి రైతులకు గతములో కంటె కొంత తృప్తినివ్వగలవు.

గురు శనులవల్ల ఫలితములు

1989 జూలై 2 వరకు గురువు వృషభరాశియందును, తరువాత సంవత్సరాంతము వరకు మిథునరాశి యందుండుటవలన రాజ్యము, రత్నములకు, పశువులకు, సుగంధ ద్రవ్యములకు వెలలు పెరుగును. ఆఫ్రికాదేశాలు కొన్నిటిలోను సింధుప్రాంతమునందు రక్తరహిత విప్లవములు కలుగును. గురువు మిథునరాశియందు ప్రవేశించిన తరువాత దక్షిణదేశమునందొకరు, ఉత్తరదేశమునందొకరు ప్రభుత్వ నేతల వియోగము కలుగును. శని ఈ సంవత్సరము ధనుస్సు నందే యుండుటవలన వృషభ, సింహ, మకరరాసులవారికి బాధాకరము. ధనుస్సునందు శని యుండుటవలన ఈ సంవత్సరమునకూడా ప్రపంచమున అణుప్రమాదములు, విమానప్రమాదములు జరుగగలవు.

విజయదశమి

ఈ సంవత్సరము అక్టోబరు 9వ తేదిన సోమవారమున మహర్నవమి, విజయదశమి రెండు తిథులు ఒకేపర్యాయము వచ్చినవి. ★

పంచాంగం

పండుగలు

7 తేది శుక్రవారం ఉగాది. తెలుగు సంవత్సరాది. శుక్ల సంవత్సర ప్రారంభం.
13 తేది గురువారం అరవ సంవత్సరాది.
14 తేది శుక్రవారం శ్రీరామనవమి.
శుక్రపౌర్ణమి జరుగుచున్నది.

ఏప్రెల్ తిథులు

చైత్రమాస తిథులు

7 శుక్ర	పాడ్యమి ఉ. 8-50 గం.వ. తర్వాత పూర్తిగ విదియ.	
8 శని	తదియ రా. 8-25 గం.వ	
9 ఆది	చతుర్థి రా. 1-34	,,
10 సోమ	పంచమి రా. 11-50	,,
11 మంగళ	షష్ఠి రా. 10-54	,,
12 బుధ	సప్తమి రా. 10-10	,,
13 గురు	అష్టమి రా. 10-05	,,
14 శుక్ర	నవమి రా. 10-55	,,

-స్వయంపాకుల శ్రీనివాసులు
ఎం. ఎ.

తెలుగు దర్శకులు కరవయ్యారా?

కొంతకాలం నుండి పరిశీలిస్తున్న సామెత ఋజువౌతోంది. మనలో ఎందరు ప్రతిభావంతులైన దర్శకులున్నా రాజేంద్ర సింగ్ బాబీ వంటి దర్శకులను, ఐ.వి. శశిలాంటి మలయాళ దర్శకులను మన నిర్మాతలు బుక్ చేసుకుంటున్నారు. అసలే మధ్య పరభాషా చిత్రదర్శకులను బుక్ చేసుకోవడం ఫ్యాషనైపోయింది. విశ్వనాథ్ లాంటి తమిళ దర్శకులమూలంగా మన చిత్రాలలో నేటికీ కారణమైంది. "మయూరి", సంభాషణలేని "పుష్పకవిమానం" లాంటి చిత్రాలను ప్రతిభావంతంగా డైరెక్టు చేసిన సింగీతం శ్రీనివాసరావును తమిళ,కన్నడ

—కొనసాగింపు 11 వ పేజీలో

'ముద్దులమావయ్య'లో బాలకృష్ణ, విజయశాంతి

'చిన్నారిస్నేహం'లో సింహపురి చిత్రీకరణ!

"మద్రాసుకు నెల్లూరు దగ్గరగా వుండడమేకాక నెల్లూరు పౌరుల సహకారం కూడా ఎంతగానో తోడ్పడినందువల్లే మా 'చిన్నారి స్నేహం' చిత్రాన్ని అనుకున్న గడువులోనే పూర్తిచేయగలిగాం. ఎమ్.పి. శ్రీ పూర్ణచంద్రరావు, జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీ డేగా నారసింహారెడ్డి, మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణరెడ్డి, కౌన్సిలర్ శ్రీ కె. ప్రభాకరరెడ్డి, కళ్యాణీఫిలిమ్స్ శ్రీ ప్రసన్నకుమార్ రెడ్డి, ఎం.ఎల్.ఎ. లు శ్రీయుతులు రామకృష్ణారెడ్డి, మామిత్రులు శ్రీ సి.ఎల్.వి. మాధవరావుగార్లు మాకు ఎంతగానో సహాయ సహకారాలను అందజేసినందువల్ల జొన్నవాడ దేవాలయంలో, కృష్ణపట్నం పోర్టులో, రంగనాథ రామ్ గెస్ట్‌హౌస్‌లో, కళ్యాణీ ఫిలిమ్స్ భవంతిలో చిత్రీకరణ జరిపాం. అయితే, ఒకే ఒక రోజు అనుకొని మా ప్రోగ్రాం ఆగిపోయింది. నెల్లూరు వి.ఆర్. కళాశాలలో చిత్రీకరణకు ప్రిన్సిపాల్ గారు నిరాకరించారు. ఆ తర్వాత డైరెక్టర్ ఆఫ్ హయ్యర్

ప్రథమంలో మహిళా కళాశాల సహాయ నిరాకరణ

ఎడ్యుకేషన్ వసంతాక్షిగారిని కలిస్తే, ఆమె ఆలోచిస్తానని టెలిఫోన్ అంటూనే మరో వైపున వ్యతిరేకంగా ప్రభుత్వానికి వైరను పంపారు. డైరెక్టరేట్‌లో నా ఒక గ్గైడు

—కొనసాగింపు 11 వ పేజీలో

'విశ్వామిత్ర' కోసం పాతవారిని ముంచిన బాలకృష్ణ!

తనకు సాంఘిక చిత్రాలకన్నా పౌరాణిక చిత్రాల ద్వారానే తారవాపలా తెచ్చుకున్న పేరు నేడు ఎంతగానో ఉపకరిస్తోందని ఎన్.టి. రామారావు విశ్వాసం. అందుకనే తన పుత్రుడు బాలకృష్ణ రాజకీయ జీవితానికి గట్టిపునాది వేయడానికి "విశ్వామిత్ర" చిత్రంలో మూడుపాత్రలు ఇవ్వదలిచారు. ఆపాత్రలకు అనుగుణంగా శరీరాన్ని తగ్గించుకోవడంకోసం ఆహార

మద్రాసు సినిమా వార్తలు

నియమాలు, వ్యాయామంకోసం కాలాన్ని వినియోగించమని సలహాయిచ్చారు. అందుకని బాలకృష్ణ ఏప్రిల్‌లో ప్రారంభం కానున్న యువచిత్ర, రావు గోపాలరావు సమర్పించే చిత్రం, హరీష్ మూవీస్ వారి చిత్రాలను వాయిదావేసుకోమని చెప్పారు. ఈ సంస్థలవారు స్క్రిప్టులు వగైరాలు సిద్ధంచేసుకుని, ఇతర నటీనటుల కాల్‌షీట్లు కూడా తీసుకుని, సర్వసన్నాహాలూ పూర్తి చేసుకున్నారు. హఠాత్తుగా బాలకృష్ణ తన నిర్ణయాన్ని తెలిపేసరికి ఆ నిర్మాతలకు దిక్కుతోచనిపరిస్థితి ఏర్పడింది. "విశ్వామిత్ర" చిత్రం పూర్తవగానే అంటే, దాదాపు ఆరునెలల తర్వాత ఆ మూడు సంస్థల చిత్రాలకే ప్రాధాన్యత ఇస్తానని బాలకృష్ణ చెప్పినా ఆ నిర్మాతలకు ఊరట కల్గలేదు. ఉరోగా బాలకృష్ణతో చిత్రాలు తీయదలచిన మరికొందరు నిర్మాతలు సుసుజా చుట్టూ తిరుగుతున్నారు. మొత్తం మీద బాలకృష్ణకు "విశ్వామిత్ర" రాజకీయ వారసుడుగా నాందిపలికే చిత్రంగా ఎన్.టి. ఆర్. భావిస్తున్నారన్నది మాత్రం నిజం. ఆ చిత్రంలో బాలకృష్ణ "శ్రీరాముడు, హరిశ్చంద్రుడు, దుష్యంతుడు" పాత్రలను ధరిస్తున్నాడు. ఏప్రిల్ 10 నుంచి షూటింగ్.

హీరోఅవుతున్న మరో నిర్మాత కుమారుడు!

"శంకరాభరణం, సాగరసంగమం" లాంటి ప్రతిష్ఠాత్మకమైన చిత్రాల నిర్మించిన ఏడిద నాగేశ్వరరావు తన కొడుకు శ్రీరాం హీరోగా ఒకచిత్రాన్ని నిర్మించడానికి పూనుకున్నారు. సంగీతం: ఇళయరాజా, దర్శకత్వం: వంశీ. గిరిబాబు తనకొడుకు బోసుబాబు హీరోగా "ఇంద్రజిత్" చిత్రం నిర్మిస్తున్న సంగతి పాఠకులకు తెలిసిందే. వి.బి. రాజేంద్రప్రసాద్ తన కొడుకు జగపతిబాబు ద్విపాత్రాభినయంతో నిర్మించిన చిత్రం ప్రజాదరణకు నోచుకోలేకపోయిన విషయం ప్రేక్షకులకుతెలుసు.

ఔట్ డోర్‌లో తారలను వేధించే ప్రశ్న!

కేరళకుగాని, కర్నాటకకుగాని కొందరు తారలు ఇటీవల ఔట్ డోర్ షూటింగులకు వెళ్ళినపుడు చుట్టూమూగే అసంఖ్యాక అభిమానులు అడిగే ప్రశ్న ఒకటేనట. మీ రాష్ట్ర ముఖ్యమంత్రి "విశ్వామిత్ర" చిత్రంతీయడంలో నిమగ్నమైతే మీ రాష్ట్రాన్ని పాలించేదెవరు- అని ప్రతివారూ అడుగుతున్నారట. ఆ ప్రశ్నకు జవాబివ్వలేక చస్తున్నాం. అన్నది ఒక సుప్రసిద్ధతార వాపోయింది.

ఊర్వశి శారద 'రక్తకన్నీరు'

తండ్రీ కొడుకులుగా నూతన్‌ప్రసాద్ రెండు విభిన్నపాత్రలు పోషించాడు రవి కిరణ్ మూవీస్ "రక్తకన్నీరు" చిత్రంలో. శరత్‌బాబు, ప్రదీప్ శక్తి, చలపతిరావు, సుత్తి, రాళ్ళపల్లి, కామేశ్వరరావు, రాజ్‌వర్మ, ఊర్వశి శారద, శాంతిప్రియ, జ్యోతి, లలిత, దేవి, శ్రీలత, రాజేశ్వరి, వెన్నెల, పరుచూరి గోపాలకృష్ణ నటించారు. మాటలు: పరుచూరి బ్రదర్స్, సంగీతం: కె.వి. మహదేవన్. దర్శకత్వం: టి. రామ్మోహనరావు. సమర్పణ: ఊర్వశి శారద.

కొడుకు చిత్రంలో మల్లెమాల

పుత్రుడు శ్యాంప్రసాద్‌రెడ్డి నిర్మించే "అంకుశం" లో సహజకవి మల్లెమాల సుందరరామిరెడ్డి నటించడం ఒకవిశేషం. ఒక కీలకమైన పాత్రను దాదాపుగా పోషించారట. ఆనాటి "శ్రీకృష్ణవిజయము"లో కవిగా నటించి పునఃప్రవేశించారు. చిత్రం నిడివి అప్పటికే ఎక్కువైనందున వీలుపడిందికాదు. మొత్తంమీద ప్రేక్షకులు సహజకవిలో ఒక నటునికూడా త్వరలో చూడబోతున్నారు. కోడి రామకృష్ణ దర్శ

—కొనసాగింపు 11 వ పేజీలో

జనార్ధనరెడ్డి

(1వ పేజీ తరువాత)

[illegible] జనార్ధనరెడ్డి [illegible] ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులపై [illegible] జనార్ధనరెడ్డి.

కలువాయిలో స్వాగతించిన కాంగ్రెస్ అభిమానులను జనార్ధనరెడ్డి [illegible] పలుకరించారు. కలిచేడులో చాలపెద్దసభ; [illegible] ప్రత్యేకంగానే వుండినాయి. [illegible] ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి [illegible] జనార్ధనరెడ్డిని కోరారు. 'అవశ్యం' అన్నారు జనార్ధనరెడ్డి, తన ప్రసంగంలో! తమ [illegible] విద్యార్థులు జనార్ధనరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు.

మధ్యాహ్నం [illegible] పెంచలయ్యగారి [illegible] పల్లిలో [illegible]

సాయంత్రం పొదలకూరులో పూరేం[illegible] గింపు, సభ. [illegible] ఆ నినాదాలు, ఆ హడావిడి [illegible] పొదలకూరులో [illegible] జనార్ధనరెడ్డి [illegible] చూపారు. జనార్ధనరెడ్డి [illegible] రెడ్డి పొదలకూరులో [illegible]

—మా. వి.

జిల్లావార్తలు

(6వ పేజీ తరువాత)

కోవూరు ఆంధ్రాబ్యాంక్, [illegible] సిండికేట్ బ్యాంక్ [illegible] సమావేశంలో పాల్గొన్నారు.

పార్లపల్లి రోడ్డు దుస్థితి

[illegible] నుంచి పార్లపల్లి గ్రామానికి గల రోడ్డు చాలా అధ్వాన్నంగావుంది. గుంటలు, రాళ్లరప్పలతో నిండివున్న ఈ రోడ్డుమీద బస్సులో ప్రయాణం చేయలన్నా కష్టంగావుంది. చాలా సంవత్సరాల నుంచి ఈ రోడ్డు దుస్థితిలోనే వుంటున్నది. సంబంధిత అధికార్లు ఈ రోడ్డు మరమ్మత్తులు చేపట్టి పరిస్థితిని చక్కదిద్దాలని ప్రయాణీకులు కోరుతున్నారు.


వింజమూరులో ఇంద్రజాల ప్రదర్శన

ఇటీవల వింజమూరులో [illegible] ఆధ్వర్యంలో సుప్రసిద్ధ మెజీషియన్ శ్రీ [illegible] మాధవరావు ఇంద్రజాల ప్రదర్శన జరిగింది. ప్రదర్శనకుముందు మాధవరావుగారు ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం [illegible] ఇంద్రజాలాన్ని కూడా [illegible] ఈ విద్య [illegible] గుప్తంగావున్నదేగాని [illegible] కాదని అన్నారు.

ప్రదర్శనలో [illegible] రెండు రూపాయల నోటువేసి కిలో బియ్యం తెప్పించడం, జనతా వస్త్రాలను సృష్టించడం, గాలిలో ముటలుపుట్టించడం, చిన్న మొత్తం పొదుపుపథకం క్రింద నోట్లకట్టలు సృష్టించడం తదితర ప్రదర్శనలు ప్రేక్షకులను ప్రత్యేకంగా ఆకర్షించాయి. అనంతరం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ [illegible] సత్యనారాయణ [illegible] మాధవరావుగార్ని సత్కరించారు. [illegible] అధికారి శ్రీ ఎ. రామమూర్తి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

కావలి సైక్లిస్టుకు రాష్ట్రస్థాయి బహుమతి

రాష్ట్ర అటవీశాఖ ఇటీవల హైద్రాబాదు లాల్‌బహదూర్ స్టేడియంలో నిర్వహించిన [illegible] పోటీల్లో కావలీయుడు శ్రీ సి. హెచ్. జనార్ధన (25) ప్రథముడుగా ఎంపికై రాష్ట్రస్థాయి బహుమతి పొందారు. గత సంవత్సరం జరిగిన పోటీల్లోకూడా ఈ యువకుడే ప్రథమ బహుమతి గ్రహీత కావడం విశేషం.



దర్గామిట్ట రాజరాజేశ్వరి దేవస్థానం నూతన పాలకవర్గం ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న కె. వి. రాఘవరెడ్డి; ప్రక్కన ఆనం వివేకానందరెడ్డి.

పినాకినీతీరం

(2వ పేజీ తరువాత)

ఆయనతో మాటలాడేవాళ్ళం [illegible] లేము. సంపన్నుల సమాజానికి దగ్గ[illegible] లో వ్యాఖ్యలు వ్యాఖ్యానాలు పద ప్రయోగాలు జమీందారైతు పత్రికలో చోటు చేసుకోవాలని రవీంద్రరెడ్డిగారి కాంక్ష. సంపన్నులమీద ఒక్కమాట పడడం జమీందారైతుమీద రవీంద్రరెడ్డిగారికి కోపకారణం కావడం గోచనీయం.

నియారిటి అన్నందుకు దుడుకెక్కిన రవీంద్రరెడ్డిగారు, కాలేజీల దుస్థితి, వాటికి కారణాలు, కారకులు ఏ విషయమై ఒక్కమాట వ్రాయలేక పోయారు. మొగమోటాలతో వ్రాయగలిగితే రవీంద్రరెడ్డిగారు ఆశించినట్లు సంపాదకత్వంలో ఓ గొప్పప్రత్యేకతనే సంతరించుకోవచ్చు. వున్నది వున్నట్లు వ్రాయడంలో రవీంద్రరెడ్డిగారివంటి స్థాయిని అందుకోలేకుండా పోవలసి వస్తున్నది. అందుకు మాకు విచారమూ కలగడంలేదు!

గూడూరు పురపాలక సంఘ కార్యాలయము

రో. క. నం. 1171/89-ఇ1 — తేది 8.4.89

తక్కువ వ్యవధి టెండరు నోటీసు

ఈ క్రింద కనుపరచిన సరఫరాలకుగాను సీల్డుటెండర్లు 19.4.89తేది సా॥ 4 గం॥ వరకు కమీషనరుగారిచేగాని లేక వారి అనుమతిపొందినవారిచేగాని స్వీకరించబడి, అదేరోజు సా॥ 4.80 గం॥కు హాజరైన టెండరుదారుల సమక్షమున టెండర్లు తెరువబడును. పనికి ఎదురుగా చూపబడిన మొత్తమును టెండరు ధరావత్తు మరియు షెడ్యూలు ఫీజు క్రింద 17.4.89 తేది సా॥ 6 గం॥ వరకు చెల్లించి సదరు రసీదులను టెండరుతో జత పరచి టెండరు దాఖలు పరచవలయును. టెండరు అంగీకరించుటకు మరియు నిరాకరించుటకు కౌన్సిలు లేక కాంట్రాక్టు కమిటీవారికీ పూర్తి అధికారము కలదు.

1. 89-90 సం॥కు పబ్లిక్‌హెల్తు మరియునాన్-పబ్లిక్-హెల్తు వర్కర్లకు ప్రతినెలా కొబ్బరినూనె, సబ్బులు సప్లయి చేయుట ధరావత్తు: రు. 1,250.00 షెడ్యూలు ఫీజు 26.00.

-యస్. అశ్వత్థనారాయణ

కమీషనరు

కుటుంబ చిత్రంగా ప్రారంభమై

క్రైం చిత్రంగా బీభత్సంగా ముగిసిన

-పార్థుడు-

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

ఉబ్బుమీద పేరాశతో తమ్ముడు అన్నను చంపిస్తాడు. ఈ చిన్న అంశం మీద పాదంమోపిన కథ, చిలవలు పలవలు చేర్చుకొని రెండున్నర గంటలసేపు నానా హంగామా సృష్టించి 'పార్థుడు' సినిమాగా తయారవుతుంది.

పకేశాలనుంచి తన కూతురు మాలతో (రాధ) వచ్చినఅన్నను, తమ్ముడు పందుల సుందరమూర్తి (నూతనప్రసాద్) క్విన్ మెంటలో కర్త కార్మగా స్వీకరిస్తాడు పార్థుడు. ముఖ్యం ముఖం తెలియని పిల్లని పెళ్లి చేసుకున్నందుకు అత్యంతరం తెలుపుతుంది పార్థుని తల్లి. కాని పార్థుని వదిన సౌజన్య (శారద) వారికి వారతిపక్ష ఇంట్లోకి ఆహ్వానిస్తుంది. సౌజన్య ఎవరోకాదు చనిపోయా డనుకుంటున్న యస్. ఐ. విష్ణు భార్య. పార్థుడు, లీలను పెళ్ళాడటం ఆ ఇంట్లో మకాం పెట్టివున్న ఆతని మేనత్తకు ఇష్టం లేదు. ఎందుచేతనంటె ఆమె కూతుర్ని పార్థునికి అంటగట్టాలన్న ప్రయత్నంలో వుండటంవల్ల. అసలు చిత్రం ఇలా ప్రారంభమవుతుంది. ఇలా కుటుంబ కథాచిత్రంగా అతన్ని ప్రాణంతోవుంచి ఆ నెంబరు రాబట్టుకోవాలిగాని, తండ్రి హత్యా తనే ఆ నెంబరు కూతురు మాలకు తెలుసు. ఆ మాలను బంధించో బుజ్జగించో ఆ నెంబరు తెలుసుకోవాలిగాని ఆమెనూ హత్య చేసేందుకు ప్రతిక్షణం సుందరమూర్తి ప్రయత్నించడమేమిటి? తన భర్త విష్ణు చనిపోలేదని సౌజన్య నమ్మకం. తరచు ఒంటరితనపీడిత పోలీస్ అధికారులవద్దకువెళ్ళి తనభర్తవిషయంగా నోటినిండా తగవు లాడి వస్తుంది. కాని తన మరది పార్థుడు పోలీస్ ఆఫీసర్‌గా ఇంట్లోనే వుంటే, తన భర్త ఆచూకీ చెప్పమని ఒక్కసారికూడా అతన్ని అడగదు. అలాగే పార్థుడు, ఎంతోకాలంగా తన అన్న కనిపించక పోయినా, అతని రావు బతుకులసంగతి పట్టించుకోడు. చాలా విడ్డూరమైన విషయాలు ఇవి.

తనభార్య లీలను హంతకురాలిగా భావించి అరెస్టుచేస్తాడు పార్థుడు. లీల తన భర్త పాదాలుపట్టుకొని,తనకూ ఈహత్యకు

బ్యాంకులో దబ్బురాచిన లాకర్ నంబరు చెప్పమని అడుగుతారు. అన్న చెప్ప నంటాడు. అంతే, అతన్ని తన రౌడీ ముఠాతో చంపించేస్తాడు తమ్ముడు. ఇక అన్నకూతురు చేత ఆనంబరు చెప్పించేం దుకు పోలీస్ యస్.ఐ. విష్ణునుపిలిపిస్తాడు. విష్ణు అక్కడికి రాగానే అతని లాగేవున్న శివ అనేరౌడి, విష్ణుని బంధించి, యస్. ఐ వేషంతాను ధరించి మాలను మానభంగం చెయ్యబోతాడు. ఇదంతా సుందరమూర్తి ప్రోత్సాహంతో జరుగుతుంది. శివను పిస్టల్‌తోకాల్చి మాల పారిపోతుంది. ఒక పల్లెలో ఒకావిడ రక్షణలో లీల పేరున పల్లెటూరిపిల్లలా తిరుగుతుంటుంది. విష్ణు, శివలు ఒకతండ్రి బిడ్డలట. తల్లులుమాత్రం వేరట. శివకు, విష్ణుమీద కక్షఅట. సుందర మూర్తి విష్ణుని బంధించి అతను చనిపోయి నట్లు తన గుప్పెట్లోవున్న పోలీస్ ఉన్నత అధికారులచేత చెప్పిస్తాడు.

ఇంతవరకు ఈ కథ అంతా చిత్రం చివరన ఫ్లాష్‌బ్యాక్‌లో చూపిస్తాడు. ఫ్లాష్ బ్యాకులో చూపిన విధానం, మాల, లీలగా మారటం, విష్ణు, శివలు ఒకే తండ్రి బిడ్డలై ఒకేరూపంలో వుండటం, విష్ణు అధికారం శివ చేబట్టడం ఇవంతా చాలా వరకు గందరగోళంగావుండి, ప్రేక్షకుల్ని తికమక పెట్టాయి. సస్పెన్సును దృష్టిలో వుంచుకొని ఫ్లాష్‌బ్యాక్‌లో చూపిన కథను సినిమానికొక మలుపు త్రిప్పటంతో ప్రేక్ష కుడు తెల్లముఖం పెట్టవలసి వస్తుంది ఏది అర్థంకాక.

లీలను, రౌడీలు తరుముతుంటె పార్థుడు (కృష్ణ) ఆమెను కాపాడి తన రక్షణలో వుంచుకుంటాడు. లీలను అపహరించి అను భవిస్తున్నాడని రౌడీలు పార్థుడుపై నింద వెయ్యటంతో, వారి సమక్షాన్నే, బాజాలు బాగదను సృష్టించినట్లు, అలా గాలిలోకి పెయ్య పిసిరి తాళిబొట్టు సంపాదించి లీల

ప్రారంభమై ''క్రైం'' చిత్రంగా మారి, హత్యలు, ఖూనీలు, మానభంగాలే సమ స్యలకు పరిష్కారమార్గాలంటూ సాగి, చివ రన హీరో విలన్ల హోరాహోరీ పోరాటా లతో, నాటుబాంబులు వగైరా ప్రయోగా లతో బీభత్స వాతావరణంలో ముగింపు జరుగుతుంది.

ముఖ్యమైన అంశం అంటూలేని ఈ చిత్రంలో మసాలా సంపూర్ణంగా వుంది. ఫైట్లతో, హత్యలతో అదరగొట్టడానికి, రాధ, సిల్కుస్మిత మువ్వురిని నగ్న నృత్యాలతో ఆకట్టుకునేందుకు దర్శకుడు కె. యస్. ఆర్ దాస్ శాయశక్తులా కృషి చేశాడు.

ప్రేక్షకులకు వంటబట్టని విషయాలు, సహజత్వానికి గిట్టుబాటుగాని దృశ్యాలు, ఎలాగోఒకలాగు కథను ముందుకు నెట్టుకు పోవాలనే కృత్రిమసన్నివేశాలుఎక్కువగా దర్శనమిస్తాయి.

స్క్రీన్‌ప్లేకు రోల్ చెప్పలేదని వెంటనే కార్పొరేషన్ ఆ నెంబరు విలాతెలుస్తుంది.

సంబంధంలేదని ఏడుస్తుంది. నీమీద నాకు నమ్మకముంది అంటాడు పార్థుడు. కాని కోర్టులో తానే హత్యచేసినట్లు లీల వుకప్ మూలం అంగీకరిస్తుంది. అన్నీ విరుద్ధభావా లతో పాత్రలు నడుస్తాయి. గతిలేని వాతా వరణం సృష్టిస్తాయి.

హీరో పార్థు పాత్రకంటే, శారదపోషిం చిన సౌజన్యపాత్ర చిత్రానికి తలమాని కంగా నిలుస్తుంది. ఆ తర్వాతే కృష్ణ నటిం చిన పార్థుడు. టైటాగ్ పరంగానూ దృశ్యాలపరంగానుకూడా శారదది అగ్ర తాంబూలం. నూతనప్రసాద్ వింతనీ లో హాస్యం సృష్టించాడు.

''నేరస్తులను పట్టుకోలేంతమాత్రాన పోలీస్ డిపార్టుమెంటు చనిపోయినట్టేనా, దేశంలో చెలరేగే మతకలహాలు ఆపలేనంత మాత్రాన ప్రభుత్వం చనిపోయినట్టేనా''- ఇలా పరచూరి బ్రదర్సు మాటలు కొన్ని బాగున్నాయి. చక్రవర్తి సంగీతంగాని, పాటలుగాని ఇతర సాంకేతికవిషయాలు గాని అంతగా సర్వేగా లేవు.

'నెఫ్లా', 'నెఫ్కా' కలిసి నిర్వహించిన వేడుకలో ఉత్తమ హాస్యనటుడు అవార్డును జె. ఎల్. నారాయణద్వారా అందుకుంటున్న సినీనటుడు సుత్తివేలు. ఇరువైపుల నెఫ్లా సుందరరామిరెడ్డి, సిఫ్కా సుబ్బారావు.

మల్లెమాల

(9వ పేజీ తరువా)

దర్శకత్వంచేసిన ఈచిత్రం త్వరలో విడుదల కాబోతుంది. రాజశేఖర్, జీవిత నాయకా నాయికలు, స్వర్గీయ సత్యం సంగీత దర్శ కత్వంలో మల్లెమాలరాసిన పాటలు ఎంతో మధురంగావున్నాయి.

డి. వి. ఎస్. సంస్థ రజతోత్సవం

సుప్రసిద్ధ నిర్మాత డి. వి. ఎస్. రాజు 1964 లో డి. వి. ఎస్. ప్రొడక్షన్స్ స్థాపించి, ''మంగమ్మ శపథం'' చిత్రాన్ని తీశారు. ఆ తర్వాత 'చాణక్య శపథం' వరకు 16 చిత్రాలు తీశారు. ఈయనకు

చిత్ర పరిశ్రమలో మంచి పేరుంది. ఈయన త్వరలోనే కె. విశ్వనాథ్ దర్శ కత్వంలో నిర్మించే చిత్రంలో కార్తీక్, అమల నాయకా నాయికలు. సుమలతతో ఒక చిత్రాన్ని, రాజేంద్రప్రసాద్‌తో ఒక చిత్రాన్ని నిర్మించే ఉద్దేశ్యంకూడా ఈయన కుంది.

భానుప్రియ సొంతచిత్రం

భానుప్రియ ఒక చిత్రాన్ని ముందు తెలుగులో నిర్మించదట. తమిళంలోనే రూపొందిస్తుందట. ఎందుకని అడిగితే, తమిళ చిత్రం విజయవంతమయితే, తెలుగు చిత్రాన్ని ఎక్కువ రేట్లకు అమ్మవచ్చుట. ఇలాంటి కిటుకులు భానుప్రియకు, ఆమె తల్లికి ఎన్నో తెలుసు.

చిన్నారి స్నేహం

(9 వ పేజీ తరువా)

రోజులు స్థబ్దత ఏర్పడింది. చివరికి విద్యా శాఖ మంత్రిణి ఎర్నేని సీతాదేవిగారు, ఆర్ అండ్ బి అమాత్యులు ఎ. రామనారా యణ రెడ్డిగార్లు జోక్యం చేసుకోకపోతే, కాలేజ్ పర్మిషను పూర్ చేసి వుండేవాళ్ళం కాదు. ఇటువంటి అడ్డంకులు, ఆటంకాలు రాకుండావుంటే నిర్మాతకు ఏవిధమైన నష్టమూ కలగదు,'' అన్నారు శ్రీనాథ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ 'చిన్నారిస్నేహం' చిత్రానికి నిర్మాణసారధి అయిన ఎన్. పి. శివలింగేశ్వరరావు. నెల్లూరీయుడు ముత్యాల సుబ్బయ్య స్క్రీన్‌ప్లే, దర్శ కత్వంలో జాగర్లమూడి చంద్రమోహన్ నిర్మించిన ఈ చిత్రంలో చంద్రమోహన్, రఘు, దగ్గుబాటి రాజా, సీత, శ్రీదుర్గ, రేఖ, పూజ, శ్రీకాంత, జానకి, నిర్మల, లక్ష్మీప్రియ, అల్లు రామలింగయ్య, రాళ్ళ పల్లి, వేలు, నర్రా, రామరాజు, వెంకట్రావు నటించారు. సమర్పణ : అంపాటి రంగారావు. మాటలు : తనికెళ్ళ భరణి. సంగీతం: చక్రవర్తి. కెమెరా: దశరథరాం కళ : పేకేటి రంగా. కోడైరెక్టర్: యోగి. నెల్లూరీయుల సహకారంతో 35 రోజులలోనే షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ చిత్రం త్వరలో విడుదలవబోతోంది. మరికొందరు నిర్మాతలుకూడా మన 'నేటివిటి' వున్న నెల్లూరు ప్రాంతాలలోనే ఔట్ డోర్ షూటిం గులు జరపడానికి ఉత్సాహం చూపు తున్నారు.

తెలుగు దర్శకులు

(9 పేజీ తరువా)

చిత్రరంగాంలో ఎంతో డిమాండ్ వుంది. ఈనెలలో విడుదలయ్యే కమలహాసన్ సొంతచిత్రం ''విచిత్రసోదరులు''కు,కన్న డంలో రాజకుమార్ నటించే చిత్రాలకు ఈయనే దర్శకుడు. తమిళ, కన్నడ ప్రముఖ హీరోల చిత్రాలకు దర్శకత్వం వహిస్తున్న ఈయన ప్రతిభను తెలుగు వారు ఎందుకు గుర్తించరంటే అది మన ప్రారబ్ధం. నెల్లూరీయుడైన సింగీతం శ్రీని వాసరావు తక్కనివివి,చిత్రకారుడుకూడా. అలాగే మన అమంచర్ల శేషగిరరావుకూడా కన్నడ చిత్రాలతో దాదాపిజీగావున్నారు.

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore 524 001